12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 2 సంచిక : 14 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శనివారం 19 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE :14 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SAT 19 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# పోర్టు ఆధారిత అభివృద్ధిపై
# చంద్రబాబు ప్రత్యేక దృష్టి..
## ఒకేసారి 28 ప్రాజెక్టులు.. 20,000 ఉద్యోగాలు

- రూ.22,177 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 19,739 మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు
- ఏపీని హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం
- ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో నిలిచిన తిరుపతి జిల్లా
- ఆమోదం పొందిన ప్రాజెక్టులను 6 నెలల్లో ప్రారంభించాలని సీఎం ఆదేశం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.22,177.84 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 19,739 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన, ఐటీ, ఆహార శుద్ధి, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన ఈ ప్రతిపాదనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత అభివృద్ధిపై ఫోకస్**

ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రెండు ప్రధాన లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా (హబ్) తీర్చిదిద్దడంతో పాటు, తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థను (ఎకో సిస్టమ్) నిర్మించాలని ఆదేశించారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పరిశోధన, డిజైన్, తయారీతో కూడిన పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగాల్లో పెట్టుబడుల కోసం తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

**నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులే లక్ష్యం**

రాష్ట్రంలోని యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 10వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. శ్రీసిటీ వంటి పారిశ్రామిక కేంద్రాల వల్ల తిరుపతి జిల్లా ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో, తూర్పుగోదావరి 12వ స్థానంలో నిలిచాయని, వీటిని టాప్-5కి తీసుకురావడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు

- మిగతా 2లో



## ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..
## ఏఐ స్కిల్స్ తప్పనిసరి
### నారా లోకేశ్ ఆదేశాలు

- నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం
- 10 రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం
- విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి
- సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం

- మిగతా 2లో

### అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు...
## విచారణకు రావాలంటూ ఫోన్ ద్వారా సమాచారం..



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మరో షాక్ తగిలింది. విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది ఈడీ. సెప్టెంబర్ 11వ తేదీనే నోటీసుకు పంపినట్లు

- మిగతా 2లో



## వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీని స్కామ్‌గా మార్చారు
### 'జెన్ జీ' ఇంటరాక్షన్‌లో బుద్దా వెంకన్న

- విజయవాడలోని గాంధీజీ మహిళా కళాశాలలో జెన్ జీ ఇంటరాక్షన్
- వైసీపీ హయాంలో ఉద్యోగాల భర్తీలో అవకతవకలు జరిగాయన్న బుద్దా వెంకన్న
- వీటన్నింటిపై విచారణ జరిపి బాధ్యులను శిక్షిస్తామని వెల్లడి

- మిగతా 2లో



## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం

- సీమ ప్రాంత అభివృద్ధికి ప్రతిరూపంగా కొత్త పార్టీ రాబోతోందన్న విజయసాయిరెడ్డి
- టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యతనిచ్చాయని విమర్శ
- యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి రతనాలసీమగా మారుస్తానని హామీ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభం కాబోతోందని, రాయలసీమ ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా

- మిగతా 2లో

## చంద్రబాబు చేతుల మీదుగా.. నేడు విశాఖలో చారిత్రక ఘట్టం



- విశాఖలో 40 ఏళ్ల సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం
- నేడు 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు
- రూ.8,874 కోట్ల విలువైన 399 ఎకరాల భూమి క్రమబద్ధీకరణ
- ఇంటిపై పూర్తి హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- విశాఖ అభివృద్ధిలో పేదలను భాగస్వాములను చేస్తామని వెల్లడి

- మిగతా 2లో

## కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి



- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి

- మిగతా 2లో

### నౌకను ఢీకొట్టి మాపైనే నిందలా?..
## పాక్ తీరుపై మండిపడ్డ భారత్



పెన్ పవర్ డెస్క్:అరేబియా సముద్రం అంతర్జాతీయ జలాల్లో భారత్-పాక్ యుద్ధ నౌకలు ఢీకొన్న ఘటనలో పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ ప్రత్యేక ఆర్థిక మండలిలో భారత నౌక రెచ్చగొట్టే, ఆమోదయోగ్యం కాని చర్యలకు పాల్పడిందని ఆ దేశ విదేశాంగశాఖ చేసిన ఆరోపణలు అసంబద్ధమైనవని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దాయాది దేశం తీరుపై మండిపడ్డారు."నౌకను ఢీకొట్టిన వ్యవహారంపై పాక్ రాయబారికి సమన్లు

- మిగతా 2లో



### దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్..
## రూ.15 వేల కోట్ల పెట్టుబడి!

- దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్
- ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వ ఎంవోయూ
- ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడి
- 45 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల సామర్థ్యం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో షిప్‌బిల్డింగ్ రంగానికి భారీ ఊతం లభించనుంది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు చేసేందుకు 'మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్-ఏపీ' (ఎన్ఎస్‌హెచ్‌ఐపీ-ఏపీ) మధ్య ఎంవోయూ జరిగింది.వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుపై ఎండీఎల్ సుమారు రూ.15 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసులు, అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యంతో ఏర్పాటు కానుంది. ట్యాంకర్లు,

- మిగతా 2లో



## పాకిస్థాన్‌లో మసీదుపై ఆత్మాహుతి దాడి.. 15 మంది మృతి

- పాకిస్థాన్‌లోని కోహట్‌లో మసీదుపై ఉగ్ర దాడి
- ఈ ఘటనలో ఐదుగురు పోలీసులతో సహా 15 మంది మృతి
- 50 మందికి పైగా తీవ్ర గాయాలు, పలువురి పరిస్థితి విషమం
- పోలీసు కార్యాలయమే లక్ష్యంగా దాడి జరిగినట్లు అనుమానం
- ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించలేదు

- మిగతా 2లో

## ఏఐని పూర్తిగా అదుపులో ఉంచే సాంకేతిక విజ్ఞానం ఇంకా రాలేదు

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవ నియంత్రణలోనే ఉండాలి
- ఏఐ నియంత్రణకు అమెరికా, చైనా మధ్య ఒప్పందం కీలకం
- దేశాలు, కంపెనీలు తమ డేటాపై నియంత్రణ కలిగి ఉండాలి
- భారత్ ఏఐ మిషన్ అందరికీ అందుబాటులో ఉండాలన్న వినయ్ క్వాత్రా
- సియాటెల్‌లో భారత సంతతి టెక్ నిపుణులతో కీలక సమావేశం

- మిగతా 2లో





## నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు..
### కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

- నందిగ్రామ్ బరి నుంచి తప్పుకున్న మమత వర్గం అభ్యర్థి
- కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించిన దీదీ
- ఇండియా కూటమి ఐక్యత కోసమే ఈ నిర్ణయమన్న మమత
- బీజేపీ ఒక జుమ్లా పార్టీ అని తీవ్ర విమర్శలు

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నందిగ్రామ్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. తమ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకున్న నేపథ్యంలో, బీజేపీకి వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి ఐక్యతను చాటేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే, మమత నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి సంచితా ప్రధాన్ అనూహ్యంగా తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామంతో తాము మరో అభ్యర్థిని బరిలోకి దించబోమని, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తామని మమతా బెనర్జీ వెల్లడించారు.ఈ సందర్భంగా మమత బెనర్జీ మాట్లాడుతూ, "మేము పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టడమే మా లక్ష్యం. ఇండియా కూటమికి మా పూర్తి సంఘీభావం ఉంటుంది" అని పేర్కొన్నారు. అంతకుముందు రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనకు ఫోన్ చేశారని, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సైతం మద్దతు తెలుపుతూ సందేశం పంపారని ఆమె వివరించారు. ఇదే క్రమంలో బీజేపీని ఒక 'జుమ్లా పార్టీ'గా ఆమె అభివర్ణించారు.రాష్ట్ర సచివాలయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన తర్వాత సంచితా ప్రధాన్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడం గమనార్హం. కాగా టీఎంసీలోని రెండు వర్గాలకు ఎన్నికల సంఘం కొత్త గుర్తులను కేటాయించింది. మమత వర్గానికి 'ఫుట్‌బాల్ ప్లేయర్', ప్రత్యర్థి వర్గానికి 'ఎన్వలప్' గుర్తులను కేటాయించిన సంగతి తెలిసిందే.

## వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీని స్కామ్‌గా మార్చారు

విజయవాడలోని గాంధీజీ మహిళా కళాశాలలో నిర్వహించిన 'జెన్ జీ – ఇంటరాక్షన్' కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్దా వెంకన్న పాల్గొని విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ, ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లపై విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, గ్రూప్స్ నియామకాలతో సహా ఉద్యోగాల భర్తీని ఒక స్కామ్‌లా మార్చేసి బ్యాక్ డోర్ పద్ధతిలో తమ అనుచరులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారని మండిపడ్డారు. ఈ అక్రమాల వల్ల లక్షలాది మంది ప్రతిభావంతులైన నిరుద్యోగులు నష్టపోయారని, కూటమి ప్రభుత్వం వీటన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షిస్తుందని వెల్లడించారు.గత ప్రభుత్వ లోపాలను సరిదిద్దుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని, భవిష్యత్తులో ప్రశ్నాపత్రాల లీకేజీలకు తావులేకుండా అత్యంత పారదర్శకమైన, ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన వ్యవస్థను రూపుదిద్దుతున్నారని బుద్దా వెంకన్న తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియను ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా, అభ్యర్థులకు సరిపడా సమయం కల్పిస్తూ సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో లక్షలాది ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు లోకేశ్ కృషి చేస్తున్నారని కొనియాడారు.

## ఏఐని పూర్తిగా అదుపులో ఉంచే సాంకేతిక విజ్ఞానం ఇంకా రాలేదు

వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ఎల్లప్పుడూ మానవ నియంత్రణలోనే ఉండాలని, దీని కోసం ప్రభుత్వాలు, టెక్నాలజీ కంపెనీల మధ్య అంతర్జాతీయ స్థాయిలో బలమైన నిబంధనలు అవసరమని మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల అన్నారు. ఈ ప్రక్రియలో అమెరికా, చైనా దేశాల మధ్య అవగాహన అనేది అత్యంత కీలకమైన తొలి అడుగని ఆయన స్పష్టం చేశారు.సెప్టెంబర్ 17న సియాటెల్‌లో జరిగిన 'ఐడియాస్ ఫర్ ఇండియా' ఫోరమ్‌లో ఆయన ప్రసంగించారు. ఏఐ రంగంలో శక్తివంతమైన ఆవిష్కరణలు వస్తున్నప్పటికీ, దాని నియంత్రణకు సంబంధించిన కీలక ప్రశ్నలకు సమాధానాలు ఇంకా లభించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఏఐని పూర్తిగా అదుపులో ఉంచే సాంకేతిక విజ్ఞానం (సైన్స్ ఆఫ్ అలైన్‌మెంట్) మన వద్ద ఇంకా సిద్ధంగా లేదు. కానీ అత్యంత శక్తివంతమైన టెక్నాలజీ మాత్రం మన చేతిలో ఉంది. ఇది ఒక వాస్తవం" అని ఆయన వివరించారు.మానవాళికి సేవ చేయని, మనిషి నియంత్రణలో లేని ఏ టెక్నాలజీ అయినా నిష్ప్రయోజనమని సత్య నాదెళ్ల తేల్చిచెప్పారు. ఏఐ అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూనే, దాని వల్ల కలిగే ప్రయోజనాలను ప్రపంచానికి అందించాలని సూచించారు. అయితే, ఊహించని పరిణామాలను నివారించేందుకు నిరంతర ప్రయత్నాలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ప్రభుత్వాల పాత్ర గురించి మాట్లాడుతూ, ఏఐ పాలనలో తొలి అడుగు అమెరికా–చైనా మధ్య ఏకాభిప్రాయంతో కూడిన నిబంధనల రూపకల్పనే అని పునరుద్ఘాటించారు. అయితే ఈ చర్చల్లో ప్రపంచంలోని ఇతర దేశాలను కూడా భాగస్వాములను చేయాలని ఆయన అన్నారు. ఏఐని అభివృద్ధి చేస్తున్న కంపెనీలు, దేశాలు కలిసికట్టుగా ఉమ్మడి నిబంధనలు రూపొందించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.దేశాలతో పాటు కంపెనీలకు కూడా తమ పరిజ్ఞానం, డేటాపై పూర్తి నియంత్రణ ఉండటం చాలా ముఖ్యమని నాదెళ్ల పేర్కొన్నారు. "దేశాలు తమ పరిజ్ఞానాన్ని తమ నియంత్రణలో ఉంచుకోవాలి" అని ఆయన అన్నారు. ఇలాంటి భద్రత, భరోసా ఉన్నప్పుడే దేశాలు, కంపెనీలు ఏఐ రంగంలో పూర్తిస్థాయిలో పాల్గొంటాయని, వేరొకరి సాంకేతిక ఆధిపత్యానికి లోబడకుండా ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా మాట్లాడుతూ, డేటా వినియోగం, మోడల్ ట్రైనింగ్ వంటి అంశాలపై ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. భారత్ ఏఐ మిషన్ అందరికీ అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా, సురక్షితంగా, నమ్మకంతో కూడుకున్నదై ఉండాలని పునరుద్ఘాటించారు. భారత కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 40 మందికి పైగా భారత సంతతికి చెందిన సీఈఓలు, టెక్నాలజీ అధికారులు పాల్గొన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్లు వంటి పలు కీలక రంగాలపై చర్చించారు.

## అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు... విచారణకు రావాలంటూ ఫోన్ ద్వారా సమాచారం..

- మొదటి పేజి తరువాయి

ఆయనకు ఈడీ అధికారులు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే.. తనకు ఏ నోటీసులు అందలేదని ఈడీ అధికారులకు తెలిపారు అంబటి. విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయనకు అధికారులకు స్పష్టం చేసినట్లు సమాచారం. పలు కేసుల్లో గతంలో అరెస్టైన అంబటికి ఈడీ నేరుగా నోటీసులు జారీ చేయడంపై చర్చనీయాంశంగా మారింది.అంబటి రాంబాబు సుమారు పలు కేసులకు సంబంధించి సుమారు 18 రోజుల పాటు రిమాండ్ లో ఉన్నారు. సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఈడీ నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్ గా మారింది.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా పోలీసులను కేంద్ర దర్యాప్తు సంస్థలను వాడుకుంటూ తమ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ మండిపడుతున్నారు వైసీపీ శ్రేణులు.

# చంద్రబాబు చేతుల మీదుగా.. నేడు విశాఖలో చారిత్రక ఘట్టం

విశాఖపట్నంలో దశాబ్దాలుగా నెలకొన్న ఒక జటిల సమస్యకు పరిష్కారం లభించింది. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని, వాటిపై యాజమాన్య హక్కుల కోసం 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్య తరగతి కుటుంబాల కల రేపు సాకారం కానుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విశాఖపట్నం వేదికగా ఈ చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. మొత్తం 28,445 కుటుంబాలకు రూ.8,874 కోట్ల విలువైన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజేయనున్నారు.

**దశాబ్దాల సమస్యకు ఫుల్‌స్టాప్**

విశాఖ నగర పరిధిలోని అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో పేదలు ఇళ్లు నిర్మించుకుని దశాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే, ఆ ఇంటి స్థలంపై వారికి పూర్తి హక్కులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తిని అమ్ముకోలేని, బదలాయించలేని పరిస్థితితో పాటు, భవిష్యత్తుపై భరోసా కరవైంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. మొత్తం 399 ఎకరాల విస్తీర్ణంలోని 19,33,853 చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, ఆయా కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. విశాఖలో ఇంత భారీ స్థాయిలో భూముల క్రమబద్ధీకరణ చేపట్టి పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి.

**పేద కుటుంబాల కలను నిజం చేస్తున్నా: సీఎం చంద్రబాబు**

ఈ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "తమకంటూ పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలనేది ప్రతి ఒక్క కుటుంబ కల. అలాంటి వేల మంది కలను నిజం చేసేందుకే విశాఖ వస్తున్నా" అని ఆయన పోస్ట్ చేశారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, 28 వేల కుటుంబాలకు వారి నివాసాలపై పూర్తి హక్కు కల్పించే చరిత్రాత్మక సందర్భమని పేర్కొన్నారు. ఈ పట్టాతో ప్రతి కుటుంబానికి విలువైన ఆస్తి, భవిష్యత్తుకు భద్రత, పిల్లలకు వారసత్వ సంపదతో పాటు ఆత్మగౌరవం, భరోసా లభిస్తాయని సీఎం వివరించారు. దశాబ్దాలుగా ఎదురుచూసిన కుటుంబాల ఆనందం చూడటమే ప్రభుత్వానికి నిజమైన సంతృప్తి అని ఆయన అన్నారు.2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నించి కొన్ని జీవోలను జారీ చేసినా, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అది పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదు. మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా సమీక్షల్లో ప్రజాప్రతినిధులు ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకురావడంతో, అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లోని ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**మండలాల వారీగా లబ్ధిదారులు**

ఈ క్రమబద్ధీకరణ ద్వారా గాజువాక నుంచి భీమిలి వరకు అనేక ప్రాంతాల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. అత్యధికంగా విశాఖ రూరల్‌లో 9,261 కుటుంబాలు, గాజువాకలో 4,353, ములగాడలో 4,213, గోపాలపట్నంలో 3,253, పెందుర్తిలో 2,722, పెదగంట్యాడలో 1,910, మహారాణిపేటలో 1,235, సీతమ్మధారలో 668, భీమిలిలో 464, ఆనందపురంలో 349, పద్మనాభంలో 17 కుటుంబాలు ఈ ప్రయోజనం పొందనున్నాయి.

**సీఎం పర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉదయం 10.30 గంటలకు విశాఖకు చేరుకుంటారు. ముందుగా ఆర్‌కే బీచ్‌లో 'స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, మత్స్యకారులతో ముచ్చటిస్తారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని, లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తిరిగి అమరావతికి ప్రయాణమవుతారు.

## ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

# ఏఐ స్కిల్స్ తప్పనిసరి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (ఙ్రా=జు×ా) 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి" అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

**కీలక నిర్ణయాలు ఇవే..**

టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి. కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

**సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి**

సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాట్రన్‌కు ఆమోదం తెలిపారు.అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యార్థుల వైద్య అత్యవసర పరిస్థితుల కోసం లక్ష రూపాయల వరకు ఖర్చు చేసే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రపంచస్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ ఆదేశించారు.ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పోర్టు ఆధారిత అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి..

- మొదటి పేజి తరువాయి

'వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వీటితో పాటు రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఆమోదం పొందిన ప్రాజెక్టులను కేవలం ఆరు నెలల వ్యవధిలో ప్రారంభించేలా పర్యవేక్షించాలని అధికారులకు గడువు విధించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి. నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఎస్ఐపీబీ ఆమోదం పొందిన 28 ప్రాజెక్టుల పూర్తి వివరాలు:**

1.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ - కడప జిల్లా - రూ.950 కోట్ల పెట్టుబడి - 90 ఉద్యోగాలు.
2.సాయి బయోఎనర్జీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ లిమిటెడ్ - నంద్యాల జిల్లా - రూ.168.56 కోట్లు - 600 ఉద్యోగాలు.
3.ఎం. వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎ= టెర్రావాంట్ జీఎ) - శ్రీ సత్యసాయి జిల్లా - రూ.3,078 కోట్లు - 1,300 ఉద్యోగాలు.
4.రిజాల్వెన్ టూ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ - కర్నూలు - రూ.980 కోట్లు -- 250 ఉద్యోగాలు.
5.ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ - విశాఖపట్నం - రూ.100 కోట్లు - 2,400 ఉద్యోగాలు.
6.డెలాయిట్ -- విశాఖపట్నం - రూ.43.75 కోట్లు - 2,500 ఉద్యోగాలు.
7.ఫోటాన్‌కోర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి -- రూ.9 కోట్లు - 45 ఉద్యోగాలు.
8.వెరిడాటా హెల్త్ ఇంక్. -అమరావతి - రూ.4.5 కోట్లు -- 50 ఉద్యోగాలు.
9.క్వాన్ఫ్లుయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి - రూ.5 కోట్లు - 30 ఉద్యోగాలు.
10. ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ --అమరావతి -- రూ.35 కోట్లు - 175 ఉద్యోగాలు.
11. క్వాంటమ్ కోడాన్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి - రూ.167 కోట్లు - 126 ఉద్యోగాలు.
12. శ్రిష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి - రూ.100 కోట్లు -- 110 ఉద్యోగాలు.
13. ఆరోహక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి -- రూ.62 కోట్లు - 300 ఉద్యోగాలు.
14. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ - మచిలీపట్నం -- రూ.8,000 కోట్లు -- 8,000 ఉద్యోగాలు (3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష).
15. మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ - పల్నాడు - రూ.3,000 కోట్లు -- 2,000 ఉద్యోగాలు.
16. క్యాటర్‌పిల్లర్ ఇంక్. - శ్రీసిటీ, తిరుపతి - రూ.150 కోట్లు -- 80 ఉద్యోగాలు.
17. ఎంఏఎఫ్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ -కుప్పం, చిత్తూరు -- రూ.215 కోట్లు - 2,560 ఉద్యోగాలు.
18. దాల్మియా సిమెంట్ - కడప - రూ.395.23 కోట్లు.
19. అగర్వాల్ ఫౌండ్రీస్ - నెల్లూరు - రూ.549 కోట్లు - 245 ఉద్యోగాలు.
20. శ్రీ వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ - నెల్లూరు - రూ.222.63 కోట్లు -- 300 ఉద్యోగాలు.
21. శ్రీ వసుధ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ - అనంతపురం - రూ.254.06 కోట్లు -- 350 ఉద్యోగాలు.
22. రావోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ - చిత్తూరు - రూ.1,388.14 కోట్లు - 1,000 ఉద్యోగాలు.
23. కెల్లాగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- శ్రీ సిటీ, సత్యవేడు - రూ.211.70 కోట్లు - 30 ఉద్యోగాలు.
24. ఎపిటోమ్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ - నెల్లూరు - రూ.530.65 కోట్లు -- 238 ఉద్యోగాలు.
25. హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- విజయనగరం, తిరుపతి - రూ.1,127 కోట్లు -- 195 ఉద్యోగాలు.
26. గ్రాండ్ తిరుపతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- తిరుపతి - రూ.188.11 కోట్లు - 851 ఉద్యోగాలు.
27. సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ - అమరావతి - రూ.167 కోట్లు - 600 ఉద్యోగాలు.
28. జేఎల్ అసోసియేట్స్ -- కడప - రూ.53.25 కోట్లు - 314 ఉద్యోగాలు.

## దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్.. రూ.15 వేల కోట్ల పెట్టుబడి!

- మొదటి పేజి తరువాయి

బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, భారీ ప్రత్యేక నౌకలను ఇక్కడ నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్‌లో సామర్థ్యాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుంది. దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా.

## పాకిస్థాన్‌లో మసీదుపై ఆత్మాహుతి దాడి.. 15 మంది మృతి

పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రక్తపాతం సృష్టించారు. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్, కోహాట్ నగరంలో శుక్రవారం ఓ మసీదును లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ ఘోర ఘటనలో ఐదుగురు పోలీసు అధికారులతో సహా కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 56 మంది తీవ్రంగా గాయపడ్డారు.పోలీసు కార్యాలయాల సముదాయానికి సమీపంలో ఉన్న మసీదులోకి ఓ ఉగ్రవాది పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో దూసుకెళ్లాడు. ఈ భారీ పేలుడు ధాటికి మసీదు కుప్పకూలగా, సమీపంలోని పోలీసు భవనం ప్రహరీ గోడ సైతం నేలమట్టమైంది. అనంతరం, తుపాకులతో సాయుధులైన మరో ఇద్దరు ఉగ్రవాదులు పోలీసు ప్రాంగణంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. అయితే, అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే ఎదురుకాల్పులు జరపడంతో ఓ ఉగ్రవాది హతమయ్యాడు.గాయపడిన వారిలో అధికశాతం ప్రార్థనల కోసం వచ్చినవారేనని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఈ కిరాతక దాడిని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ దేశ అధ్యక్షుడు ఆకాంక్షించారు.

పొరుగునే ఉన్న హంగూ జిల్లాలో గురువారం జరిగిన బాంబు దాడిలో ఆరుగురు సైనికులు మరణించిన మరుసటి రోజే ఈ దారుణం జరగడం కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో పాకిస్థానీ తాలిబన్లు (టీటీపీ) భద్రతా దళాలు, పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులను ముమ్మరం చేశారు. కాగా, తాజా దాడికి సంబంధించి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థా బాధ్యత ప్రకటించలేదు.

## కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి

- మొదటి పేజి తరువాయి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

### నౌకను ఢీకొట్టి మాపైనే నిందలా?..

## పాక్ తీరుపై మండిపడ్డ భారత్

- మొదటి పేజి తరువాయి

జారీ చేసిన అనంతరం ఆ దేశ ప్రతిస్పందన చూశాం. భారత్‌పై నిందలు వేసేందుకు చేసిన వారి ప్రయత్నాలన్నీ ముందస్తుగా ఊహించినవే. వారి ఆరోపణలను తిరస్కరిస్తున్నాం. ప్రమాదకర విన్యాసాలు, కసరత్తులు చేసి.. 1991లో భారత్-పాక్ చేసుకున్న ఒప్పందంలోని అంశాలను పాక్ ఉల్లఘించింది. సముద్రంలో ఢీకొనడాన్ని నిరోధించే అంతర్జాతీయ నిబంధనలను సైతం పాటించకుండా తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడింది" అని జయస్వాల్ స్పష్టం చేశారు. అయితే, ఈ ఘటనలో భారత నౌకాదళానికి చెందిన యుద్ధనౌక ఐఎన్ఎస్ కోల్‌కతా (×చీూ ఖశీశ్రీ,న్ఘు)కు పెద్దగా నష్టం జరగలేదని, ప్రస్తుతం సముద్రంలోనే ఉందన్నారు.

## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం

- మొదటి పేజి తరువాయి

త్వరలోనే నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీ రాబోతోందని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. అనంతపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చాయని... అసలైన రాయలసీమ పౌరుషాన్ని, ప్రాంతీయ సంక్షేమాన్ని కాపాడే బాధ్యతను తమ నూతన పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా రెడ్డి కార్పొరేషన్‌ను ఎందుకు పునరుద్ధరించలేదని ఆయన నిలదీశారు. రాష్ట్ర విభజన అనంతరం సీమ ప్రాంతానికే చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు, జగన్ కుటుంబాలు కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయం చేస్తూ, సీమ నుంచి ప్రజల వలసలకు ప్రధాన కారణమయ్యారని ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి 'రతనాల సీమ'గా మారుస్తామని... అన్ని కులాలు, మతాల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని అన్నారు




# తిండామంటే భయం...!

- **-జిల్లాలో కల్తీ పదార్థాల హవా**
- **-బజ్జీలు,సమోసాలు,పకోడీ షాపుల వద్ద గుమగుమలు**
- **-రోడ్డు పక్కన బండ్ల నుంచి హోటళ్ల వరకు నాసిరకం నూనెల వాడకం**
- **-రుచి వెనుక మరణం - ఒకే నూనెతో వందల రోజులు**
- **-జిల్లా కలెక్టర్ ఇటువంటి వాటిపై కూడా స్పందించాలి**

**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 18**

సాయంత్రం అయితే చాలు మార్కాపురం జిల్లా వీధులన్నీ ఘుమఘుమలాడే బజ్జీలు, సమోసాలు, పకోడీల వాసనతో నిండిపోతున్నాయి. చిన్నా పెద్దా అని తేడా లేకుండా అందరూ ఎగబడి తింటున్నారు. కానీ ఆ రుచి వెనుక ఎంత పెద్ద ప్రమాదం దాగి ఉందో తెలుసా? మీరు తింటున్న ఆ బజ్జీ నల్లగా మారిన కల్తీ నూనెలో వేగిందే. అదే నూనెను పదే పదే మరిగించి వాడుతున్నారు. దానివల్ల క్యాన్సర్, కిడ్నీ, లివర్ జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి. అయినా అడ్డుకునే వారు లేరు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్రపోతున్నారు.

**రుచి వెనుక మరణం...**

తినడానికి ఇది ఆహారం.. ఊపిరితో అంటూ రోట్లపై వేపుకుంటూ తినే రుచికరమైన ఆహారం వెనుక అంతే భయంకరమైన ప్రమాదం దాగి ఉందనే నిజం మార్కాపురం జిల్లా ప్రజలకు తెలియటం లేదు. నాణ్యత లేని నూనెలు, కల్తీ సరుకులతో తయారయ్యే ఆహార పదార్థాలు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

**కల్తీ నూనెదే కీలక పాత్ర...:** జిల్లాలో ఎక్కడ చూసినా బజ్జీలు, పకోడీలు, సమోసాల పేరుతో రోడ్ల పక్కన తినుబండారాల బండ్లు వెలిశాయి. వీరిలో 90 శాతం మంది ఒకే నూనెను పదే పదే మరిగించి వాడుతున్నారు. ఆ నూనె కల్తీ నూనె. పామాయిల్ కు రంగు, కెమికల్స్ కలిపి గ్రౌండ్ నట్ ఆయిల్ గా అమ్ముతున్న ముఠాలు జిల్లాలో యాక్టివ్ గా ఉన్నాయి. దీని వల్ల క్యాన్సర్, కిడ్నీ, లివర్ సమస్యలు వస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**శుభ్రతకు తిలోదకాలు...**

మార్కాపురం, గిద్దలూరు, కంభం, బెస్తవారిపేట, పొదిలి ప్రాంతాల్లో పరిశీలిస్తే తినుబండారాల దగ్గర కనీస శుభ్రత లేదు. ఓపెన్ డ్రైనేజీ పక్కనే బజ్జీల బండి, ధూళి, ఈగలు వాలిన పదార్థాలు, చేతికి గ్లౌజులు లేకుండా, తలకు టోపీ లేకుండా వంటకాలు తయారుచేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు కూడా పట్టించుకోవడం లేదు.

**తనిఖీలు నామమాత్రమే...:** జిల్లాకు ఒక ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మాత్రమే ఉన్నారు. ఆయన కూడా నెలకు ఒకసారి కూడా తనిఖీలు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 2000 పైగా హోటళ్లు, బేకరీలు, తినుబండారాల షాపులు ఉంటే, గత ఆరు నెలల్లో కేవలం 20 షాపుల్లో మాత్రమే తనిఖీలు చేశారు. శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపడం లేదు. దీంతో వ్యాపారులకు భయం లేకుండా పోయింది.

**ప్రజలు చేయాల్సిందేంటి...**

అధికారులు చర్యలు తీసుకునే వరకు ప్రజలే అప్రమత్తంగా ఉండాలి. నల్లగా మారిన నూనెలో వేయించిన పదార్థాలు కొనవద్దు. ధూళిలో, మురికిలో ఉన్న బండ్ల దగ్గర తినవద్దు.పిల్లలకు రోడ్డు పక్కన ఫుడ్ అలవాటు చేయవద్దు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కల్తీ నూనె సరఫరా చేస్తున్న గోడౌన్లపై దాడులు చేసి, రోడ్డు పక్కన తినుబండారాలకు లైసెన్స్ తప్పనిసరి చేస్తేనే ప్రజల ఆరోగ్యానికి భరోసా ఉంటుందని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# గంజాయి గ్యాంగ్ పట్టు

## - డీఎస్పీ దెబ్బకు జల్సా రాయుళ్లు అరెస్ట్..!

**-సాయి బాలాజీ థియేటర్ దగ్గర కంపచెట్లలో తలదాచుకున్న ఐదుగురు -సినిమా స్టైల్ లో పోలీసుల దాడి**

**-వారిలోనలుగురు అరెస్ట్ ఒకడు పరార్ -కిలో గంజాయి, ఆటో సీజ్**

**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 18**




మార్కాపురం పట్టణ శివార్లలో గంజాయి విక్రయిస్తున్న ముఠాకు పోలీసులు చెక్ పెట్టారు. సాయి బాలాజీ థియేటర్ సమీపంలోని కంపచెట్లలో ఐదుగురు అనుమానాస్పదంగా సంచరిస్తున్నారనే పక్కా సమాచారంతో మార్కాపురం సర్కిల్ పోలీసులు సినిమా స్టైల్ లో దాడి చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి కిలో గంజాయి, నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

**వీళ్లంతా జల్సా రాయుళ్లే - ముగ్గురిపై సస్పెక్ట్ షీట్లు..:** పట్టుబడిన వారంతా జల్సాలకు, మత్తుకు బానిసైన యువకులేనని పోలీసులు తెలిపారు. వీరిని మార్కాపురం పట్టణంలోని మల్లారెడ్డి కాలనీకి చెందిన మురికిపూడి విజయ్, తాళ్లపల్లి నరేంద్ర, జంకె రామిరెడ్డికి చెందిన గొట్టెముక్కల మహనంది, నాగులవరం గ్రామానికి చెందిన షేక్ జాన్ బాషా, వినుకొండకు చెందిన దూదేకుల లాల్ చాంద్ బాషా, గణపవరం గ్రామానికి చెందిన దమ్ము నాసరయ్యగా గుర్తించారు. వీరిలో విజయ్, జాన్ బాషా, చాంద్ బాషాలపై ఇప్పటికే సస్పెక్ట్ షీట్లు, పలు కేసులు ఉన్నాయి.

**గంజాయికి చెక్ - డీఎస్పీ నాగరాజు హెచ్చరిక...:** మార్కాపురం సర్కిల్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో డీఎస్పీ యు. నాగరాజు, సీఐ అల్తాఫ్ హుస్సేన్, పట్టిన ఎస్సై విశ్వనాథ రెడ్డి పాలుగున్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో గంజాయి విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నామని, గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీస్ సిబ్బందినీ డీఎస్పీ అభినందించారు.

# ప్రజలను తిప్పుకోకండి... సరిగా పనిచేయండి

**-సిబ్బంది పనితీరుపై ఫిర్యాదులు వస్తున్నాయి -ప్రజల్లో సంతృప్తి పెరిగేలా పనిచేయాలి**

**-విద్యుత్ శాఖపై సమీక్ష చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 18**

నియోజకవర్గంలో విద్యుత్ శాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు, విద్యుత్ సరఫరాలో సమస్యలు, సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, అన్ని మండలాల ఏ ఈలు సమావేశంలో పాల్గొన్నారు. మండలాల్లో విద్యుత్ సమస్యలు, జరుగుతున్న పనులు, ఆర్డీఎస్ స్కీం ద్వారా గ్రామాల్లో అమలవుతున్న కార్యక్రమాలు, కొత్త ప్రతిపాదనలపై ఎమ్మెల్యే సమీక్ష చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలు, ఇతర పరికరాలు మార్చటం, ఇంకా ఫిర్యాదుల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని, నిత్యం ప్రతిచోటా వారిపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. చిన్న పని కోసం కూడా అనేకసార్లు తిప్పించుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. తమకు అందుతున్న విద్యుత్ సేవల పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, వారిలో సంతృప్తి శాతం పెంచే విధంగా ఇకనుంచి సిబ్బంది, అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు వారిని ఆదేశించారు. ఏడాది ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉన్నందున రైతుల డిమాండ్ కు అనుగుణంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యుత్తు సరఫరా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.



# నీటితో ట్యాంకు నిండు.. పుట్టవారిపాలెం దాహమే!

***నాలుగేళ్లుగా నిలిచిన తాగునీటి సరఫరా.. లక్షలతో కుళాయిలు ఏర్పాటు చేసినా బొట్టు నీరు రాని దుస్థితి***

**సంతమాగులూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 18**





ట్యాంకులో నీరు పుష్కలంగా ఉంది.. ఇంటింటికీ కుళాయిలు ఉన్నాయి.. అయినా పుట్టవారిపాలెం ప్రజల దాహం తీరడం లేదు. సుమారు 30 ఏళ్ల క్రితం పుట్టవారిపాలెం కేంద్రంగా ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజ్ బ్యాంక్, ఓవర్‌హెడ్ ట్యాంక్, ఫిల్టర్ బెడ్లతో కూడిన తాగునీటి పథకం పుట్టవారిపాలెం, కోడలి ప్రాంతాల్లోని సుమారు 2,000 మంది, కామేపల్లిలోని మరో 3,000 మందికి నీరు అందించేది. గత నాలుగేళ్లుగా పుట్టవారిపాలెం సరఫరా నిలిచిపోవడంతో పథకం లక్ష్యం నీరుగారింది.

**కేజీలతో నిలిచిన సరఫరా**

పైపులైన్ లీకేజీలకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతోనే సరఫరా నిలిచిపోయిందని గ్రామస్థులు చెబుతున్నారు. ఇటీవల సాగర్ జలాలతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిండినా నీరు ఇళ్లకు చేరడం లేదు. జలజీవన్ మిషన్ కింద సుమారు 500--600 గృహాలకు కుళాయిలు ఏర్పాటు చేసినా వాటి ద్వారా నీరు రాకపోవడం గమనార్హం. పథకం వద్ద ఫిల్టర్ బెడ్లలో చెట్లు పెరిగి ఉండటం నిర్వహణ లోపాన్ని స్పష్టం చేస్తోంది.

**మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి**

గ్రామ మాజీ సర్పంచ్ సన్నె బోయిన గురుబ్రహ్మం మాట్లాడుతూ పైపులైన్ మరమ్మతులు పూర్తికాకపోవడంతోనే నీటి సరఫరా నిలిచిందన్నారు. జలజీవన్ మిషన్ పనులు పూర్తయినా పాత పైపులైన్ సమస్య పరిష్కారం కాలేదని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన నంబుల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన పథకం ఇంతకాలం నిరుపయోగంగా ఉండటంపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఐదు రోజుల్లో నీరు పునరుద్ధరిస్తాం - ఏఈ కాసిం**

ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కాసింను వివరణ కోరగా ఐదు రోజుల్లోగా అవసరమైన మరమ్మతులు పూర్తి చేసి పుట్టవారిపాలెం తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు. నీటి వనరు, నిల్వ ట్యాంకు, ఇంటింటికీ కుళాయిలు ఉన్నా ప్రజలకు నీరు అందని పరిస్థితికి తెరదించి, పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 18**



నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవుండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో సీపీఐ పార్టీ తరపున జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులుగా పోటీ చేయటానికి కార్యకర్తల్ని, పార్టీ క్యాడర్ ని సమాయత్తం చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా పార్టీ బలాన్ని, ప్రజలతో మాకు ఉన్న సంబంధాలను నిరూపించుకోవడానికి ఎన్నికలను వేదికగా చేయబోతున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో తీవ్రమైన కరువు పరిస్థితులను నెలకొన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల కలెక్టర్లతో సమావేశం రెండు రోజులు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో కరువు పరిస్థితి పై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో 400 పైచిలుకు మండలాల్లో కరువు ప్రభావం ఉందన్నారు. కరువు పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలి, ఎల్ నినో ప్రభావం సుమారు 12 నుంచి 16 నెలల పాటు ఉంటుదని పరిశోధకులు ముందుగానే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు కు కావాల్సి మందస్తు చర్యలు తీసకోకపోవటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మార్కాపురం జిల్లా లోని 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి యుద్ధ పాతిపదికన కరువు సహాయ చర్యలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు వేసిన పంట వేసినట్టుగానే ఎండిపోతున్నాయి, రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. తాగటానికి నీరు లేక, పశుగ్రాసం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మార్కాపురం ప్రాంతం అత్యంత తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతంగా ఎప్పటినుంచో ఉన్నదని అన్నారు. తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి, కరువు సహాయ చర్యలు చేపట్టడానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, యర్రగొండపాలెం మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, పూర్ణకంటి తిరుమలయ్య, వై.తిరుమలయ్య, వై వెంకట శివయ్య, మంత్రు నాయక్, గోరంట్ల వెంకట రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం

## -తల్లులు--పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన

## -మిల్లెట్స్, ఆకుకూరలు, పప్పుధాన్యాలతో సమతుల ఆహారం తీసుకోవాలి

**కందుకూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా కందుకూరు ప్రాజెక్టు అర్బన్ ఏ సెక్టార్ పరిధిలోని 7వ, 8వ వార్డుల్లో గల వాసవీ కాలనీ, ఆంధ్ర కాలనీ అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీఓ కె. ఉషారాణి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ యు. ప్రభావతి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం, ఇంటివద్ద తీసుకోవాల్సిన సమతుల ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో వేడి భోజనం తయారు చేసి చిన్నారులకు అందించే విధానం, అదే విధంగా ఇంటివద్ద పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎలా అందించాలనే విషయాలను వివరించారు.

**మిల్లెట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి...**

రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు (మిల్లెట్స్) తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. రాగులు, సజ్జలు, జొన్నలు తదితర చిరుధాన్యాలతో వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసుకుని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని



కాపాడుకోవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు టీహెచ్ ఆర్ (టేక్ హోమ్ రేషన్) రూపంలో అందిస్తున్న పోషకాహారం ఇంటివద్ద తీసుకునే ఆహారానికి అదనంగా ప్రభుత్వం అందిస్తున్నదని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషకాహార లోపాన్ని నివారించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే



పోషణ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మీరమ్మ, హాసిని, ఇర్ఫానా, నీలిమ, ఈశ్వరమ్మ, సునీత, పుష్పలత పాల్గొన్నారు. ఆయా ప్రాంతాలకు చెందిన తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై పోషకాహారంపై అవగాహన పొందారు. పోషణ మాసోత్సవ కార్యక్రమాలు ఐదు ప్రధాన అంశాలపై అక్టోబర్ 8వ తేదీ వరకు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# గిద్దలూరు పట్టణ శివారులో రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

గిద్దలూరు పట్టణ శివారులోని అమరావతి జాతీయ రహదారిపై ఏసీ గోడౌన్ సమీపంలో అర్ధ రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామానికి చెందిన ఎర్ర ముద్ద.వెంకటేశ్వర్‌రెడ్డి (26)గా పోలీసులు గుర్తించారు. ఆయన ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. రోజువారీగా రాత్రి సమయంలో పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.మృతుడు కి ఐదు నెలల చిన్నారి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. యువకుడి మృతి వార్త తెలియడంతో బంధువులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం కోసం దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా వాహనాన్ని గుర్తించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో టిడిపిలోకి వలసలు

## -ఓగూరు ఆదిఆంధ్ర కాలనీ నుంచి 15 కుటుంబాలు చేరిక

## -పసుపు కండువాలతో పార్టీలోకి ఆహ్వానించిన నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 18:**

మండలంలోని ఓగూరు పంచాయతీలోని ఆదిఆంధ్ర కాలనీకి చెందిన 15 కుటుంబాలు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో శుక్రవారం వారంతా పసుపు కండువాలు కప్పుకున్నారు. కాలనీకి చెందిన రావినూతల వెంకటేశ్వర్లు, మార్తమ్మ, సుధాకర్, అనిల్, కరేటి రామారావు, గంగమ్మ, పౌలురాజు, సోనీ, బాణాల మరియదాసు, రత్తమ్మ, గద్దె ఏసుబాబు, స్మైలీ, మొండితోక మరియమ్మ, ధరణి, గద్దె శోభమ్మ, కోటేశ్వరరావు, చిన్నమ్మాయి, శ్రీను, ప్రభుదయ, సారమ్మ కోటా మహేష్, రాఘవ తదితర కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి దళితులకు ఎంత గౌరవం ఇస్తున్నారని, మొదటిసారిగా తమ సామాజిక వర్గానికి చెందిన మహిళను ఏఎంసి స్థానంలో కూర్చోబెట్టారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తమ గ్రామంలో అభివృద్ధి పనులు పెద్దఎత్తున జరుగుతున్నా



యని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ముందున్నారని వారు కొనియాడారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు, కొత్తగా పార్టీలోకి చేరుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాయకులంతా ఐకమత్యంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పచ్చవ తిరుపతిస్వామి, అల్లం రాధయ్య, కరేటి నాగభూషణం, డొక్కా రూబేను, పోలిపోగు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పూల సుబ్బయ్య వెలుగొండ ఫీడర్ కెనాల్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కుందూరు పెద్ద కొండారెడ్డి





**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 18**

మండల పరిధిలోని కొత్తూరు గ్రామం వద్ద ఇటీవల ప్రారంభించి నటువంటి వెలుగొండ ఫీడర్ కెనాల్ ను మాజీ ఎమ్మెల్యే వైసీపీ సీనియర్ నాయకులు కే పి కొండారెడ్డి తన అనుచరులతో కలిసి ఫీడర్ కెనాల్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెలుగొండ జంట సొరంగాలను మరియు గంటవానిపల్లి సమీపంలో ఏర్పాటు చేసినటువంటి గేట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సన్నిహితులతో మాట్లాడుతూ గతంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు జంట సొరంగాలకు చేసిన కృషిని జరిగిన పని గురించి వారితో ముచ్చటించడం జరిగింది. కెపి వెంట మండల వైసీపీ కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ వెన్నా వెంకటేశ్వర రెడ్డి మండల వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు రావి క్రింది రామారావు గంట గురువారెడ్డి వైసిపి నాయకులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి దేవస్థానానికి వెండి కవచాలు సమర్పించిన భూమిరెడ్డి ప్రభంజనవెంకటరెడ్డి





**సి.ఎస్.పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 18**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానానికి మండల వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి శుక్రవారం రూ. 2.50 లక్షల విలువైన వెండి కవచాలను సమర్పించారు. భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకున్న ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి వెండి కవచాలను గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.దాతృత్వంతో ఆలయానికి వెండి కవచాలను అందజేయడం పట్ల గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరిస్తున్న భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందించారు. స్వామివారి సేవలో భాగంగా అందించిన ఈ విరాళం భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని అన్నారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయాల్లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. లక్ష్మీ గణపతి స్వామివారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నలో సమగ్ర యాజమాన్యం అవసరం -ఏవో సైదా



**సంతమాగులూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 18**

మొక్కజొన్నలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులతో పాటు పంట నష్టాలను నివారించవచ్చని ఏవో సైదా రైతులకు సూచించారు. బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామంలో ఆత్మ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన క్షేత్రంలో రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాలతో మంచి దిగుబడి, నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సరైన విత్తే సమయం, మొక్కల మధ్య తగిన దూరం పాటించాలని సూచించారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వినియోగిస్తూ సమతుల్య పోషక యాజమాన్యం చేపట్టాలని తెలిపారు. పురుగు, తెగుళ్లపై ముందస్తు జాగ్రత్త, మొక్కజొన్నలో ప్రధానంగా వచ్చే ఫాల్ ఆర్మీవార్మ్‌తో పాటు ఇతర పురుగు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో నియంత్రించాలని సూచించారు. అవసరమైనప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను సరైన మోతాదులో వినియోగించాలని తెలిపారు.

**నీటి, కలుపు యాజమాన్యంపై దృష్టి**

పంటలో కలుపు నివారణతో పాటు అవసరానికి అనుగుణంగా నీటి యాజమాన్యం చేపట్టాలని సూచించారు. ప్రదర్శన క్షేత్రంలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, సాధారణ సాగు పద్ధతుల మధ్య తేడాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి మౌలాలి, ఆత్మ అధికారులు కోట రామిరెడ్డి, పి. శేషారావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు చెన్నకేశవరెడ్డి, సంబంధిత రైతులు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ విజయ సునీత



**త్రిపురాంతకం పెన్ పవర్ సెప్టెంబర్ 18**

త్రిపురాంతకం మండలంలోని దూపాడు, మేడపి స్వర్ణ గ్రామాలను జిల్లా కలెక్టర్ విజయ సునీత సందర్శించారు. ఈ సందర్భంగా స్వర్ణ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది పనితీరును సమీక్షించారు. సచివాలయంలోని అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో వారి విధులు, పెండింగ్‌లో ఉన్న పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవోను గ్రామ పారిశుధ్యం, హౌస్ ట్యాక్స్ వసూళ్లు, పెన్షన్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ అసిస్టెంట్ (డీఏ)ను సర్వీసులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలపై ఆరా తీశారు. వీఆర్వోను రీ-సర్వే పనుల పురోగతిపై ప్రశ్నించారు. డబ్ల్యూఈఏను పెన్షన్లకు సంబంధించిన అంశాలపై వివరాలు అడిగారు.

మహిళా పోలీసు సిబ్బందిని వారి జాబ్‌చార్ట్, హాజరు, నిర్వహిస్తున్న విధుల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఈఎన్ఏ జాబ్‌చార్ట్‌పై కూడా ఆరా తీశారు. ప్రజలకు అందుతున్న సేవల్లో ఎలాంటి జాప్యం లేకుండా విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్. వాసుదేవరావు, ఎంపీడీవో బి,వి,యాన్ మూర్తి, స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ఆళ్ల నాసర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోతవరం లో వినాయకుని ప్రత్యేక పూజలు జరిపిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**

మండలంలోని పోతవరం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని కూడా ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి కి ఉత్సవ కమిటీ సభ్యులు, వేద పండితులు పూర్ణకుంభంతో అఖండ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెంట పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరు ఎల్లమంద, తెలుగుదేశం మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, మాజీ శివాలయం కమిటీ చైర్మన్



సామంతపూడి నాగేశ్వరరావు, ప్రముఖ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు తోపాటు గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంస్కృతి స్కూల్‌లో ముందస్తు వైద్య శిబిరం






**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 18:**
కందుకూరులోని గుర్రంవారిపాలెంలో ఉన్న శ్రీ సంస్కృతి స్కూల్‌లో జాతీయ హృదయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 29న నిర్వహించనున్న కార్యక్రమానికి ముందస్తు అవగాహనలో భాగంగా శుక్రవారం ప్రత్యేక మెడికల్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించడం ఈ వైద్య శిబిరం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ శివకృష్ణ (కార్డియాలజీ స్పెషలిస్ట్, సంఘమిత్ర హాస్పిటల్ ), డాక్టర్ వెంకటేష్ (డయాబెటిక్ స్పెషలిస్ట్, శారద నర్సింగ్ హోమ్ హాస్పిటల్) డాక్టర్ బ్రాహ్మిణి (ఐ వి ఎఫ్ స్పెషలిస్ట్, శారద నర్సింగ్ హోమ్ హాస్పిటల్) పాల్గొని తమ వైద్య సేవలను అందించారు. వీరి ఆధ్వర్యంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, పాఠశాలలో సేవలందిస్తున్న కమ్యూనిటీ హెల్పర్స్‌కు బీపీ , షుగర్ తదితర సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు గుండె సంబంధిత వ్యాధులు ఎందుకు వస్తాయి, వాటికి దారితీసే కారణాలు ఏమిటి, ఆరోగ్య సమస్యలను ముందుగానే ఎలా గుర్తించాలి, వాటిని నివారించేందుకు ఎలాంటి ఆహారం మరియు ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించాలి అనే అంశాలపై సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమబద్ధమైన జీవనశైలి, శారీరక చురుకుదనం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్ , ప్రతాప్ (మేనేజర్) తమ సహకారాన్ని అందించారు. అలాగే శారద నర్సింగ్ హోమ్ సిబ్బంది మాధురి, అశ్విని, ప్రవీణ్ వైద్య బృందానికి సహకరిస్తూ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు పాఠశాలలో సేవలందించే ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ ముందస్తు వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఆరోగ్య సమస్యలు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే, వాటిని ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతు "ఆరోగ్యం పట్ల అవగాహన -- వ్యాధులపై ముందస్తు జాగ్రత్త -- ఆరోగ్యమే భవిష్యత్తుకు బలమైన పునాది" అనే సందేశంతో శ్రీ సంస్కృతి స్కూల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, ప్రస్తుత సమాజంలో ప్రజలకి రోగనిరోధక శక్తి ఎందుకు తగ్గింది, దానిని ఎలా మెరుగు పరచుకోవాలో, డాక్టర్లు చాలా చక్కగా వివరించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన పాఠశాల చైర్మన్ కొంకా చంద్రశేఖర్ కి, డాక్టర్స్ కి , వైస్ ప్రిన్సిపల్ శోభారాణి కి, ఉపాధ్యాయులకు, సిబ్బందికి, విద్యార్థులు తల్లిదండ్రులకు ,ప్రిన్సిపల్ హరి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు టీడీపీ కార్యాలయంలోఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రజా దర్బార్..

### ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**
శనివారం ఉదయం 11.00 లకు గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నామని టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజల నుండి సమస్యల అర్జీలు స్వీకరిస్తారని. గిద్దలూరు నియోజకవర్గంలోని 6 మండలాలు, గిద్దలూరు పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి తెలియచేయవచ్చునని తెలిపారు. ప్రజాదర్బార్ లో పాల్గొనే అర్జీదారులు మీ యొక్క అర్జీ పై ఆధార్ నెంబర్ ఫోన్ నెంబర్ వేయవలెనాని తెలిపారు.

## ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి



**త్రిపురాంతకం పెన్ పవర్ సెప్టెంబర్ 18**
ఎల్ నినో ప్రభావం తో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో రైతులు పరిస్థితులకు అనుకూలంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని దర్శి వ్యవసాయ పరిశోధన స్థాన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ వరప్రసాద్ సూచించారు. త్రిపురాంతకం మండలంలోని రైతు సేవ కేంద్రంలో ఆత్మ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ప్రస్తుతం ఖరీఫ్ లో వర్షపాతం అత్యంత తక్కువగా నమోదైనందున నీటి ఆధారిత వరి , మొక్కజొన్న వంటి పంటలకు బదులుగా తక్కువ కాలపరిమితి కలిగిన మినుము పెసర చిరుధాన్యాలను సాగు చేయాలని తెలిపారు. సెప్టెంబర్ లో సరైన వర్షాలు కురిస్తే కంది పంటను సాగు చేసుకోవచ్చున్నారు. అనంతరం వర్షపాతాన్ని బట్టి పప్పు శనగ వంటి పంటలను కూడా ఎంచుకోవచ్చు అని తెలిపారు. నీటి వసతి ఉన్న రైతులు మాత్రమే మిరప పంటను సాగు చేయాలని సూచించారు. పంటల ఎంపికలో తక్కువకాల పరిమితి కలిగిన రకాలను ఎంచుకోవడంతో పాటు తగిన యాజమాన్య పద్ధతులను పాటించాలని వివరించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో ప్రతి పంటలో రసం పీల్చే పురుగులు అధికంగా ఆశించే అవకాశం ఉందని రైతులు సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.వి రమణ మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం నివారణ కార్య చరణలో భాగంగా తక్కువ నీటితో సాగు చేసే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కందులు మినుముల విత్తనాలను 80% రాయితీపై వ్యవసాయ శాఖ అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పంటల భీమా పథకము ఏపీ ఆ యిమ్స్ 2.0యాప్, రైతు విశిష్ట నమోదు సంఖ్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆశీర్వాద దీపాన్ని వెలిగించిన మోరుబోయిన వెంకట రమణ





**సీఎసపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 18**
దేశ ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవకు మరియు పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆశీర్వాద దీపం కార్యక్రమాన్ని బిజెపి జాతీయ కమిటీ పిలుపు మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్ మరియు కోస్తాంధ్ర జోనల్ ఇన్చార్జి రమేష్ నాయుడు సూచనలతో జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు, జిల్లా ఇన్చార్జి కొక్కెర శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు మండల బిజెపి అధ్యక్షులు మోరుబోయిన వెంకట రమణ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మండలంలోని కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేకంగా దీపాలను వెలిగించి ప్రధాని నరేంద్ర మోదీకి దేశ ప్రజలందరి ఆశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వాదాలు అందించి ప్రార్థించారు. అనంతరం వెంకట రమణ ఇంటి వద్ద ఆశీర్వాద దీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు ముక్కు వెంకటరెడ్డి హాజరై బిజెపి నాయకులతో కలిసి దీపం వెలిగించారు. ఈ సందర్భంగా మోరుబోయిన వెంకట రమణ మాట్లాడుతూ నరేంద్ర మోదీ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసి దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి దేశ ప్రధానిగా ఎదిగి, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మోదీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అహర్నిశలు కృషి చేస్తూ భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు భారత మాత సేవగా భావించి ప్రపంచమంతా వికసిత్ భారత్ వైపు చూసేలా అభివృద్ధి సంక్షేమం సాధికారత సుస్థిరతతో మోడీ పాలన కొనసాగుతుందన్నారు దేశాన్ని ప్రపంచంలో నెంబర్ 1 గా నిలిపేందుకు కృషి చేస్తూ మౌలిక సదుపాయాలు కల్పన ఓ యజ్ఞంలో సాగుతుందన్నారు సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదంతో దేశంలో పేదరికాన్ని నిర్మూలిస్తున్నారని కొనియాడారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాజేంద్ర మరియు బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గండి వీరారెడ్డి





**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 18**
మార్కాపురం జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగాపెద్ద దోర్నాల మండలానికి పెద్ద బొమ్మలాపురం గ్రామం చెందిన బీజేపీ సీనియర్ నాయకులు సురవరం గండి వీరారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా బీజేపీ అధ్యక్షులు పీవీ కృష్ణారావు ప్రకటించారు. శుక్రవారం మార్కాపురంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు చేతుల మీదుగా వీరారెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గండి వీరారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, అలాగే మార్కాపురం జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతా బాదరయ్య గౌడ్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ బొచ్చు మల్లారెడ్డి, అంబటి అల్లూరెడ్డి, వెన్నా లక్ష్మి రెడ్డి, పెద్దారవీడు మండల మాజీ అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, పుప్పాల గాలెయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులు పట్టణాభివృద్ధికి సహకరించాలి

### మునిసిపల్ కమిషనర్ రామ్మోహనరావు

**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**
వ్యాపారులు తమ వ్యాపారాలతో పాటు పట్టణాభివృద్ధి కూడా సహాయ సహకారాలు అందించాలని మునిసిపల్ కమిషనర్ రామ్మోహనరావు కోరారు. శుక్రవారం నాడు ఆయన పట్టణంలోని వీధి వ్యాపారులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రామ్మోహనరావు మాట్లాడుతూ వ్యాపారులు సక్రమంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలని, అలాగే పట్టణ అభివృద్ధికి కూడా తమ వంతు సహకరించాలని ఆయన సూచించారు. సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, సిబ్బంది తదితరులు కూడా పాల్గొన్నారు.



## గర్భిణీలు బాలింతల ఆరోగ్యానికి సమతుల్య ఆహారం కీలకం - సూపర్వైజర్ ప్రమీల




**సంతమాగులూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 18**
చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి సమతుల్య ఆహారం కీలకమని, పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతి కుటుంబం పోషక విలువలున్న ఆహారంపై అవగాహన పెంచుకోవాలని సూపర్వైజర్ జి. ప్రమీల సూచించారు. కుందుర్రు గ్రామంలో శుక్రవారం సీడీపీఓ సుధ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ మహా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్థానికంగా లభించే చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. వైవిధ్యభరితమైన పోషకాహారం, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే వేడి భోజనం, సమాజ భాగస్వామ్యం, పోషణ, ప్రాథమిక విద్య, ప్రధానమంత్రి మాతృ వందన యోజన తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇంటివద్దే తయారు చేసుకునే విధానాలను వివరించారు. 'మన అంగన్‌వాడి--మన బాధ్యత' అనే అంశంపై మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. ప్రభుత్వ సేవలు, పథకాలకు సంబంధించిన ఐవీఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు '1' నొక్కి స్పందించే విధానాన్ని కూడా వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జయకుమారి, ఆదెమ్మ, శ్రీదేవి, ప్రమీల, రమణ, అనురాధ, మరియమ్మతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారీగా పలికిన గణేష్ లడ్డు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**
గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డు సంజీవరెడ్డి నగర్ గణనాథుడి నిమజ్జన కార్యక్రమం ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా లడ్డు వేలం పాట నిర్వహించగా ఈ లడ్డు వేలం పాట నియోజకవర్గంలోనే రికార్డు స్థాయిలో రూ. 1,99,999 లు పిడతల రవి వేలంపాటలో కైవసం చేసుకున్నాడు.



# పాములపల్లిలో శ్రీకృష్ణ యాదవ్ కమిటీ వేలం పాటలో రూ.లక్షకు పైగా పలికిన లడ్డు





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

గిద్దలూరు మున్సిపాల్టీలోని పాములపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో పాటు ఉత్సాహాన్ని నింపాయి. గ్రామంలోని "శ్రీకృష్ణ యాదవ్ కమిటీ" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వేదికపై నిర్వహించిన లడ్డూ ప్రసాదం, కలశం వేలంపాట స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేలంలో రికార్డు స్థాయి ధరలు నమోదయ్యాయి. గణేశుని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడానికి భక్తులు పోటీపడ్డారు. చివరికి హోరాహోరీగా సాగిన ఈ వేలంపాటలో పాములపల్లికి చెందిన ఉపాధ్యాయులు పాముల శ్రీనివాస్ యాదవ్ ఒక లక్ష ఒక్క రూపాయి కి లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. స్వామివారి లడ్డూ దక్కడం తమ కుటుంబానికి ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆయన తెలిపారు. అదేవిధంగా, స్వామివారి పూజా కలశం వేలం పాటలోనూ భక్తులు పోటీపడ్డారు. ఈ వేలంలో పాముల శ్రీనివాస్ యాదవ్) రూ.43,000 లకు ధరకు కలశాన్ని దక్కించుకున్నారు. ఒకే కుటుంబం లడ్డూ కలశం రెండింటినీ దక్కించుకోవడం విశేషం. కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, పాముల శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి సేవలో పెన్నం దామోదర్ రెడ్డి

## అభినందించిన ఉత్సవ కమిటీ సభ్యులు



**సి.ఎస్.పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 18**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. కోదండ రామస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గణేశుని మండపం వద్ద శుక్రవారం గ్రామానికి చెందిన పెన్నం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి సేవలో భాగంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని భక్తులకు దామోదర్ రెడ్డి స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. వినాయక చవితి సందర్భంగా గణనాథుడిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ, మరోవైపు అన్నదానం ద్వారా భక్తులకు సేవ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అన్నదానం మహాదానం అనే ఆధ్యాత్మిక భావనతో పెన్నం దామోదర్ చేపట్టిన సేవా కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి అనంతరం గణేశుని దర్శించుకున్నారు. గ్రామంలో గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు చేస్తున్న కృషికి దామోదర్ తనవంతు సహకారం అందిస్తూ ప్రోత్సహించడం పట్ల కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న దాతలు, గ్రామస్తుల సహకారం మరువలేనిదని పేర్కొంటూ పెన్నం దామోదర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్నం దామోదర్ మాట్లాడుతూ, గణనాథుడి ఉత్సవాల్లో భక్తులకు అన్నప్రసాదం అందించే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామివారి సేవలో భాగంగా అన్నదానం నిర్వహించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణేశుని కృపతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కొట్టే శ్రీనివాసులు (మేస్త్రి) తీకెనం లక్ష్మీనారాయణ, ముత్యాల నరేష్, షేక్ నాయబ్ రసూల్, మూరం మస్తాన్ రెడ్డి, ముడియాల గోపి, సన్నీ, ఆవుల నాని, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలి

## –జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఎం రమేష్ బాబు

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 18**

కలెక్టర్, జిల్లా మ్యాజిస్ట్రేట్ పి . రాజబాబు ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రమైన వెంకటేశ్వర కాలనీ లో నిర్వహించిన ఫ్రైడేడ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మలేరియా అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ కీటక జనత వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జూన్ నుంచి డిసెంబర్ వరకు వర్షాకాలం కాబట్టి ఈ సమయంలో కీటక జనిత సంబంధమైన మలేరియా డెంగ్యూ చికెన్ గునియా ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ప్రతి శుక్రవారం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా కీటక జనిత వ్యాధుల నివారణకు దోమ నిరోధక సంబంధించిన చర్యలు చేపట్టడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చునని పేర్కొన్నారు. మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అను పరాన్న జీవి ద్వారా ఆడ ఎనాఫిలిస్ ధోమ ద్వారాను మరియు డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్పిఐ అను దోమ ద్వారాప్రజలకు వస్తుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన కారణంగా పరిస్థితులు దోమలు పెరుగుదలకు అనుకూలంగా ఉంటాయని



తద్వారా సమాజంలో కీలక జనిత వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం అపరిమితంగా ఉంటుందని పేర్కొన్నారు. కావున ప్రజలు దోమతెరలను వాడటం నీటి వనరులను మూతలు పెట్టడం ద్వారా టైర్లు కొబ్బరి బొండాలు వాడని కూలర్లలో మీరు నిలవకుండా చూడడం ద్వారాపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనటం ద్వారా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని విధిగా పాటించడం వంటి చర్యలు చేపట్టడం వలన దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ కార్యక్రమములో సిబ్బందితోపాటు కాలనీవాసులుఅధిక సంఖ్యలో



పాల్గొనడం గమనార్హం. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డి ఎం ఓ రమేష్ బాబు ఆసుపత్రిలో జరుగుతున్న ల్యాబ్ టెక్నీషియన్ కు సంబంధించిన టెస్టుల రికార్డులు మరియు ఫార్మసీ కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ షాహిన సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సాగర్ హెచ్ వి ఏ. పద్మావతి తోపాటు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు ఆశా వర్కర్లు మలేరియా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని లడ్డూకు రూ.లక్ష..

# ఫ్రెండ్స్ సర్కిల్‌లో ఐక్యతకు ప్రతీక



**సంతమాగులూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 18**

పుట్టవారిపాలెంలో తాజా మాజీ సర్పంచ్ సన్నబోయిన గురుబ్రహ్మం ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ఐదు రోజులపాటు పూజలందుకున్న లడ్డూకు శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వేలం పాటలో రూ.లక్ష ధర పలికింది. హోరాహోరీగా సాగిన వేలంలో ఫ్రెండ్స్ సర్కిల్ కమిటీ సభ్యుడు, గురుబ్రహ్మం సోదరుడు సంధ్యమైన వెంకట్రావు అత్యధికంగా రూ.లక్షకు పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజలు ఐదు రోజులపాటు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజలందుకున్న వినాయకుని లడ్డూను సొంతం చేసుకునేందుకు పలువురు పోటీపడ్డారు. చివరకు వెంకట్రావు అత్యధిక ధరకు వేలంలో దక్కించుకున్నారు. అనంతరం ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు ఆయనను అభినందించారు. స్నేహితులందరికీ పంచేందుకే.. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ లడ్డూను ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులందరికీ పంచుకోవాలనే ఉద్దేశంతోనే అత్యధిక ధరకు వేలంలో దక్కించుకున్నానని తెలిపారు. ఈ విజయం తన ఒక్కరిదీ కాదని, స్నేహితులందరి ఐక్యతతో సాధించుకున్నదని పేర్కొన్నారు.

**సామరస్యానికి ప్రతీకగా పుట్టవారిపాలెం**

ఇటీవల పుట్టవారిపాలెం కోడలిలో మూడు రోజులపాటు పూజలందుకున్న వినాయకుని విగ్రహం చేతిలోని 16 కిలోల లడ్డూను ముస్లిం మతానికి చెందిన దర్యావలి రూ.50,116కు వేలంలో దక్కించుకున్న విషయం తెలిసిందే. తాజాగా అదే గ్రామంలో మరో వినాయకుని లడ్డూకు రూ.లక్ష ధర పలకడం గ్రామంలోని సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# గిద్దలూరులో 960 నూతన పింఛన్ దరఖాస్తులు

## మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 18**

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 10 స్వర్ణ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా నూతన పింఛన్ల కోసం 960 దరఖాస్తులు అందినట్లు కమిషనర్ ఈ.వి. రమణ బాబు తెలిపారు. వీటిలో వృద్ధాప్య 458, వితంతు 256, దివ్యాంగ 182, సంప్రదాయ చర్మకారులు 45, డప్పు కళాకారులు 15, మత్స్యకారులు 1, ట్రాన్స్‌జెండర్ 1 దరఖాస్తు ఉన్నాయి. అందిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని కమిషనర్ రమణ బాబు తెలిపారు. దరఖాస్తులపై విచారణ, పరిశీలన అనంతరం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూతన పింఛన్లు మంజూరు అవితాయని వెల్లడించారు.

# లక్ష పలికిన వినాయక లడ్డూ..

# భక్తి చాటిన గోరా దంపతులు



**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 18**

భక్తి అంటే ఇదేనేమో అనిపించారు మార్కాపురం 18వ బ్లాక్ చక్రపాణి నగర్ కు చెందిన గోరా బాలకృష్ణ – గోరా గీత దంపతులు. వరసిద్ధి వినాయక గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని లడ్డూ వేలం పాటలో ఏకంగా రూ.1 లక్ష వెచ్చించి లడ్డూను, మరో రూ.40 వేలు వెచ్చించి కలశాన్ని సొంతం చేసుకుని అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా ఈ గ్రూప్ భక్తిశ్రద్ధలతో వేడుకలు



నిర్వహిస్తుంది. ఈసారి లడ్డూ వేలం పాటలో పోటీ నువ్వా నేనా అన్నట్టు సాగింది. చివరకు గోరా దంపతులు రూ.1,00,000కు లడ్డూను కైవసం చేసుకున్నారు. అదే ఉత్సాహంతో కలశాన్ని కూడా రూ.40,000లకు దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, వినాయకుడి కృపతో తమ కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా గోరా దంపతులు ఆకాంక్షించారు. వారి భక్తి శ్రద్ధలను చూసి వరసిద్ధి వినాయక గ్రూప్ సభ్యులు మరియు 18వ బ్లాక్ వాసులు అభినందనలు తెలిపారు. భక్తితో పాటు దాతృత్వం చాటుకున్న దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ్ల శ్రీను, చక్రపాణి, శివ, ఏరవ శీను, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ ఫోర్ట్ కోసం భూసేకరణ




**అమరావతి, పెన్ పవర్ సెప్టెంబర్ 18**

అమరావతిలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం 20వేల ఎకరాల భూమిని సేకరించ నున్నామని మంత్రి నారాయణ తెలిపారు. సచివాలయంలో మాట్లాడుతూ వచ్చే క్యాబినెట్ సమావే శం భూ సమీకరణ నోటిఫికేషన్ విడుదల చేస్తామని పేర్కొన్నారు. సేకరించిన భూమిలో ఎయిర్ పోర్ట్ కు ఐదువేల ఎకరాలు, మిగిలిన భూమిని రోడ్లు, మౌలిక వసతులకు కేటాయిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో నేడు రాధాష్టమి వేడుకలు

**సి.ఎస్.పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 18**

రాధారాణి జన్మదినాన్ని పురస్కరించుకుని రాధాష్టమి పండుగను నేడు మండలంలోని అనేక గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు . ఈ సందర్భంగా ఆలయాల్లో మరియు ఇళ్లలోని రాధాకృష్ణుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు భక్తులు రాధారాణిని స్మరిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. పురాణాల ప్రకారం రాధాష్టమి రోజున రాధారాణిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా శ్రీకృష్ణుడి అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసం. రాధాకృష్ణుల ఆరాధనకు ఈ రోజును విశేషమైనదిగా భావిస్తూ దేశంలోని పలు ప్రాంతాల్లో రాధారాణి జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహిస్తారు. రాధారాణి శ్రీకృష్ణుడిపై పరమ భక్తి, ప్రతీకగా భక్తులు భావిస్తారు. భౌతిక, ఆధ్యాత్మిక జీవితాల్లో భగవంతుని పట్ల ప్రేమతో సేవ చేయడానికి రాధారాణి మార్గదర్శకురాలని పురాణాలు, భక్తి సంప్రదాయాలు పేర్కొంటాయి. దీంతో రాధాష్టమి సందర్భంగా మహిళలు, చిన్నారులు, భక్తులు ప్రత్యేకంగా రాధాకృష్ణులను పూజించి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆనందంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా జీవించాలని ప్రార్థనలు చేస్తారు వివిధ గ్రామాల్లోని ఇండ్లలో ఆలయాలలో రాధాకృష్ణులను అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు, కీర్తనలు నిర్వహిస్తారు. రాధాకృష్ణుల నామస్మరణతో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.



# లోకేశ్, జగన్ పై ఏబీవీ సెటైర్లు..!! ఆ విషయంలో ఇద్దరూ ఒకటే అంట..



**హైదరాబాద్ పెన్ పవర్:** రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు (ఏబీవీ) సోషల్ మీడియా అస్త్రంగా చేసుకుని సంధిస్తున్న విమర్శలు తీవ్ర చర్చనీయాంశంగా అవుతున్నాయి. ప్రధానంగా ప్రభుత్వ పెద్దలకు సన్నిహితుడిగా ముద్రపడిన ఆయన గత కొంతకాలంగా అనుసరిస్తున్న విధానం ద్వారా తనకు ప్రభుత్వ పెద్దలకు మధ్య ఏ సంబంధం లేదని స్పష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో తన ప్రధాన ప్రత్యర్థిగా ప్రకటించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిపై కాస్త మెతక వైఖరి తీసుకున్నారని జరుగుతున్న ప్రచారంలో పసలేదని సంకేతాలిస్తున్నారు. సందర్భం దొరికితే చాలు తనకు ఎవరైనా ఒకటేనన్న వైఖరి ప్రదర్శిస్తున్నారని చెబుతున్నారు. ఇక కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవి ఇచ్చినా తీసుకోని ఏబీవీ.. సొంతంగా రాజకీయ పార్టీని పెడతానని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పార్టీ ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయో కానీ, ప్రస్తుతం ఆయన ప్రజాసమస్యలను వెలుగులోకి తేవడంలో బిజీగా ఉంటున్నారు. రాష్ట్రంలోని పలు సమస్యలను సోషల్ మీడియా వేదికగా వెలుగులోకి తెస్తున్న ఏబీవీ అధికార, విపక్షాల తప్పులను ఎత్తిచూపుతున్నారని పరిశీలకులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆయన తాజాగా వివిధ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా పంచుకున్న ఓ విషయంపై నెట్టింట ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాజకీయ పార్టీలతోపాటు రాష్ట్రంలోని రెండు ప్రధాన పత్రికల పనితీరును ఎండగడుతూ ఏబీవీ పెట్టిన పోస్టు ప్రస్తుతం వైరల్ అవుతోంది. రాష్ట్రానికి చెందిన ఒక కాంట్రాక్టు సంస్థపై ఈడీ సోదాలు జరిగితే పత్రికల్లో వార్తలు రాయలేదని, ఈ విషయంలో క్రెడిట్ ఎవరు తీసుకుంటారని మంత్రి లోకేశ్, విపక్ష నేత జగన్ రెడ్డిని ప్రశ్నిస్తూ ఏబీవీ తన ఎక్స్, ఫేస్ బుక్ అకౌంట్లలో పోస్టు పెట్టారు. అంతేకాకుండా తాను మూడు ముక్కల్లో చెప్పిన అంశానికి సంబంధించి ఒక ఆన్ లైన్ పేపరులో సమగ్ర కథనం ఉందని చెబుతూ ఆ లింకు షేర్ చేశారు.దీంతో రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు కొన్ని కాంట్రాక్టు సంస్థల విషయంలో ఒకే అజెండాతో పనిచేస్తున్నాయని, ప్రజా సమస్యలు కన్నా, కాంట్రాక్టు సంస్థల ప్రయోజనాలు కాపాడేందుకు పోటీ పడుతున్నాయని రిటైర్డ్ డీజీ ఏబీవీ చెబుతున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నెల 12న ఓ కాంట్రాక్టు సంస్థపై హైదరాబాద్, కోల్ కత్తా కార్యాలయాల్లో ఈడీ సోదాలు జరిగితే ఆ సమాచారం ఇటు అధికార పార్టీకి చెందిన ఓ పత్రికలోనూ, అటు విపక్షం యాజమాన్యంలో నడుస్తున్న పత్రికలోనూ కవర్ అవ్వలేదని ఏబీవీ చెబుతున్నారు. దీనిపై క్రెడిట్ ఎవరు తీసుకుంటారంటూ మంత్రి లోకేశ్, విపక్ష నేత జగన్ రెడ్డిని ఆయన తన ట్వీటులో ప్రశ్నించారు.రాష్ట్రంలో ఏ పని జరిగిన క్రెడిట్ మాదంటే మాదని వాదులాడుకునే మంత్రి లోకేశ్, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఈ విషయంలో ఏం చెబుతారని ఏబీవీ సంధించిన ప్రశ్న తీవ్ర ఆసక్తి రేపుతోందని అంటున్నారు. "దీన్ని గురించి జగన్ గారి ప్రెస్ మీట్, లోకేష్ గారి బస్తీ మే సవాల్, ఇరువైపులా

భక్త జనుల హోరా హోరీ చూడాలని ప్రజల ఉత్సుకతతో ఉన్నారంటూ ఏబీవీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా "మరి వారి సంతృప్తి స్థాయి ని ఒక ×ఎ=ా కాల్ ద్వారా అంచనా వేస్తారా? అంటూ సెటైర్ పేల్చారు. అభివృద్ధి పనుల విషయంలో రకరకాల ప్రకటనలు చేసే మంత్రులు, విపక్ష నేతలు ఒక కాంట్రాక్టు సంస్థకు దాసోహమయ్యారా? అనేలా ఏబీవీ పరోక్షంగా ప్రశ్నించారని అంటున్నారు. మొత్తానికి తనకు ఇద్దరూ ఒకటేనని ప్రజల కోసం తన గొంతు వినిపిస్తానని ఏబీవీ మరోసారి స్పష్టం చేశారని అంటున్నారు.

# ఏపీలో మరో మెగా ప్రాజెక్ట్: దుగరాజపట్నంలో రూ.15 వేల కోట్లతో నౌకా నిర్మాణ క్లస్టర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వ సంబంధాలు రోజురోజుకూ బలపడుతున్నాయి. ప్రధానంగా, కేంద్ర ప్రభుత్వానికి చెందిన కొత్త ప్రాజెక్టులకు ఏపీ గమ్యస్థానంగా మారుతోంది. ఇందుకు నిదర్శనంగా.. తాజాగా తిరుపతి జిల్లా దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ క్లస్టర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ, నవరత్న కంపెనీ అయిన 'మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్' రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ షిప్‌యార్డ్ నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సంయుక్తంగా 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్- ఏపీ' పేరుతో ఒక స్పెషల్ పర్పస్ వెహికల్‌ను ఏర్పాటు చేశాయి. దేశంలోని అగ్రశ్రేణి షిప్‌బిల్డర్లలో ఒకటైన, నవరత్న డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌గా ఉన్న మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్‌ను ప్రతిపాదిత క్లస్టర్ కోసం యాంకర్ షిప్‌యార్డ్‌గా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.

దుగరాజపట్నంలో ఆధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్‌ను అభివృద్ధి చేయాలని మజగావ్ డాక్ షిప్ బిల్డర్ లిమిటెడ్ (ఎండీఎల్) భావిస్తోంది. వచ్చే ఐదు నుంచి ఏడేళ్లలో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం దశలవారీగా రూ.15 వేల కోట్లను పెట్టుబడిగా పెడుతోంది. ఈ ఎండీఎల్ షిప్‌యార్డ్ ద్వారా సుమారు 45 వేల మందికి ఉపాధి లభించనుందని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ తాజా ప్రాజెక్టు ఒప్పందంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వంతో చక్కని సమన్వయం కొనసాగిస్తున్న ఏపీ ప్రభుత్వం.. వరుసగా అతిపెద్ద ప్రాజెక్టులను దక్కించుకుంటోందని విశ్లేషకులు అంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో, రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న టీడీపీకి దశాబ్దాలుగా మిత్రపక్షంగా అనుబంధం ఉంది. అయితే, గతం కొన్నిసార్లు రెండు పార్టీల మధ్య తలెత్తిన విభేదాల వల్ల రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడటమే కాకుండా, టీడీపీ నాయకత్వం కూడా రాజకీయంగా సమస్యలను చవిచూసిందని గుర్తు చేస్తున్నారు. కానీ, 2024 ఎన్నికలకు ముందు కుదిరిన పొత్తు, ఆ తర్వాత టీడీపీ మద్దతుతో కేంద్ర ప్రభుత్వం కొనసాగాల్సిన రాజకీయ పరిస్థితులు ఏర్పడటంతో.. ఇప్పుడు ఏపీ కేంద్ర ప్రభుత్వానికి మొదటి ఛాయిస్‌గా మారినట్లు కనిపిస్తోందని చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని చెబుతున్నారు. ప్రైవేటు రంగ పరిశ్రమలతో పాటు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాలకు కూడా ఏపీని ప్రధాన కేంద్రంగా మారుస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. గతంలో రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా, సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో కేంద్ర రక్షణ శాఖ ఆధ్వర్యంలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమతో పాటు ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు కూడా అడుగులు పడ్డాయి. ఇప్పుడు తాజాగా మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేసేందుకు ముందుకు రావడాన్ని విశేషంగా చెబుతున్నారు. కంటైనర్ షిప్‌లు, ట్యాంకర్లు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు వంటి పెద్ద వాణిజ్య నౌకల నిర్మాణానికి ఇది ప్రధాన వేదిక కానుంది.

# కీలక నేతలు గుడ్ బై...

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 18, పెన్ పవర్:** ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కీలక నేతలంతా వరుసగా గుడ్‌బై చెబుతుండటం, మౌనం వహించడంతో అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రంగంలోకి దిగారు. బెంగళూరు నుంచి తాడేపల్లికి తిరిగొచ్చిన జగన్ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారాంలను ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడారు. పార్టీ వీడుతున్న వారి సంఖ్య పెరుగుతుండటంతో శ్రేణులకు ధైర్యం చెప్పేందుకు ఈ అత్యవసర భేటీలను నిర్వహించినట్లు తెలుస్తోంది.ఈ భేటీలో ప్రధానంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుమారుడు ..పార్టీకి ఒక్క సీటు కూడా రాదని చేసిన ప్రకటనపై చర్చ జరిగింది. సాధారణంగా పార్టీ గీత దాటి మాట్లాడే నేతలను దూరంగా పెట్టే జగన్, ఈసారి మాత్రం విభిన్నమైన వ్యూహాన్ని అమలు చేశారు. వ్యాఖ్యలు ఎలా ఉన్నా, ప్రస్తుతం పార్టీ సీనియర్లను కాపాడుకోవడమే ప్రాధాన్యంగా భావించిన జగన్..పార్టీలో అంతర్గత పోరును పరిష్కరిస్తానని చెప్పకుండా.. ఎవరైనా ఏమనుకున్నా సరే, రాబోయే ఎన్నికల్లో శ్రీకాకుళం లోక్‌సభ ఎంపీ అభ్యర్థిగా నీకే హామీ ఇస్తున్నా అని తమ్మినేనితో నేరుగా చెప్పినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.మరోవైపు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణతోనూ జగన్ విడిగా భేటీ అయ్యారు. విజయనగరం జిల్లా రాజకీయాల్లో బొత్స తీరుపై రకరకాల చర్చలు జరుగుతున్న సమయంలో ఎన్నికల దిశగా పూర్తి స్పష్టత ఇచ్చారు. రాబోయే అసెంబ్లీ పోరులో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న చీపురుపల్లి నియోజకవర్గం నుంచే మళ్లీ పోటీకి సిద్ధమవ్వాలని అధినేత తేల్చిచెప్పినట్లు సమాచారం. నియోజకవర్గంలో పట్టు కోల్పోకుండా క్యాడర్‌ను సమాయత్తం చేసుకోవాలని సూచించారు.అయితే, అధినేత ఆఫర్ చేసిన టికెట్ల హామీలపై ఈ ఇద్దరు సీనియర్ నేతల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదు. ప్రస్తుతం రీజియన్‌లో ఒకట్రెండు సీట్లు కూడా గెలిచే వాతావరణం కనిపించనప్పుడు, ఇప్పటి నుంచే ఈ సీట్ల ఖరారు వల్ల ప్రయోజనం ఏంటనే నిరాశ వారిలో కనిపిస్తోందని భావిస్తున్నారు. అందుకే ఈ సమావేశం ముగిసిన తర్వాత కూడా బొత్స గానీ, తమ్మినేని గానీ మీడియాతో ఏమీ మాట్లాడలేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం విచిత్రమైన రాజకీయ వాతావరణం నెలకొంది. అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలను నడిపించిన తీరు, నేడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనుసరిస్తున్న వ్యూహాలు పార్టీని మరింత నిరాశలోకి నెడుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో బలమైన నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబంపై చాపరం భూకబ్జా కేసు నమోదు అయింది. . హైకోర్టు వారికి తాత్కాలిక ఊరట నిచ్చింది. అయితే, కూటమి ప్రభుత్వ హయాంలో పోలీసులు కేసులు నమోదు చేసినప్పటికీ అరెస్టు కాకపోవడమే నేరమైనట్లు వైసీపీ అధిష్టానం భావించడం విడ్డూరంగా మారింది. అరెస్టు కాకుండా తప్పించుకున్నారంటే వారు కూటమి ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లేనని, కోవర్టులుగా మారిపోయారనే ముద్ర వేస్తున్నారు.ఈ అనుమానాల రాజకీయం కేవలం తమ్మినేని కుటుంబానికే పరిమితం కాలేదు. గతంలో వైఎస్సార్‌సీపీకి మూలస్తంభంగా ఉండి, ఇటీవలే రాజీనామా చేసి బయటకు వచ్చిన మాజీ ఎంపీ వి.విజయసాం ఁరెడ్డి కూడా సరిగ్గా ఇదే తరహా తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు అందరు కీలక నేతలపై ఏదో ఒక కేసు నమోదు కావడం లేదా అరెస్టులు జరగడం జరుగుతుంటే.. పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డిపై మాత్రం ఎలాంటి కేసులు, అరెస్టులు ఎందుకు నమోదు కావడం లేదని విజయసాయిరెడ్డి నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు చట్టానికి అతీతంగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొన్న సజ్జల, ఇప్పుడు కూడా ఎలాంటి చిక్కులు లేకుండా బయటపడటం కోవర్టు రాజకీయమే కాదా అన్న ప్రశ్నను ఆయన అధిష్టానం ముందే ఉంచారు.వైసీపీ అధిష్టానానికి మొదటి నుంచీ ఒక అలవాటు ఉందనే విమర్శలు బలంగా ఉన్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రాణపణంగా నిలిచే సీనియర్ నేతలను సైతం.. చిన్నపాటి అనుమానం రాగానే వెన్నుపోటుదారులు గా ముద్రవేసి పక్కన పెట్టేస్తారు. గతంలో బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను వంటి పలువురు సీనియర్లు పార్టీకి దూరం కావడం వెనుక ఈ అధిష్టానం అనుమానాస్పద వైఖరి ప్రధాన పాత్ర పోషించింది. ఇప్పుడు శ్రీకాకుళంలో తమ్మినేని వర్గాన్ని కూడా పార్టీ సమావేశాలకు పిలవకుండా, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి నుంచి తప్పించి రాజకీయంగా ఏకాకిని చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ధోరణి వల్ల సీనియర్లు తమ ఆత్మాభిమానం కోసం ప్రత్యామ్నాయ దారులు చూసుకోవడం అనివార్యమవుతోంది.ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సైతం వైసీపీలో ఉన్న ఈ బలహీనతను పక్కాగా వాడుకుంటోందనే విశ్లేషణలు వస్తున్నాయి. సీనియర్ నాయకులపై కేసులు నమోదు చేయడం , కొంతమంది విషయంలో చట్టపరమైన ప్రక్రియను సాగదీయడం ద్వారా వైసీపీ అధిష్టానంలో గందరగోళాన్ని సృష్టించడంలో కూటమి వ్యూహాత్మకంగా సఫలమవుతోంది.

# వైసీపీ కేడర్ లో అయోమయం పోటీకి ద్వితీయ శ్రేణి నేతల అనాసక్తి

**విజయవాడ, సెప్టెంబర్ 18, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో తీవ్ర అభద్రతాభావం, కంగారు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నుండి స్థానిక నాయకులు, ఇన్‌ఛార్జ్‌లపై వస్తున్న ఆదేశాలు, హెచ్చరికలు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళానికి దారితీస్తున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయాల్సిందే, వెనకడుగు వేస్తే పార్టీ శత్రువులుగానే భావిస్తాం అంటూ అధిష్ఠానం స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయడం వెనుక వైఎస్ఆర్‌సీపీ ఎదుర్కొంటున్న కఠినమైన రాజకీయ పరిస్థితికి సాక్ష్యంగా కనిపిస్తోంది. సమస్య హైకమాండ్ ఆదేశాల్లో కాదు.. క్షేత్రస్థాయిలో అభ్యర్థులు సిద్ధంగా లేకపోవడంలోనే ఉందనేది స్పష్టమవుతోంది. గ్రామాలు, మండలాల్లో పోటీ చేయగల ఆర్థిక, అంగ బలం ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు ఎవరూ కూడా ప్రస్తుతం బరిలోకి దిగేందుకు మొగ్గు చూపడం లేదు. 2024 సాధారణ ఎన్నికల ఓటమి తర్వాత వైఎస్ఆర్‌సీపీ గ్రాఫ్ గణనీయంగా పడిపోవడం, నియోజకవర్గ స్థాయి అగ్రనేతలు సైతం సైలెంట్ అయిపోవడం , కూటమి వైపు చూడటంతో దిగువ స్థాయి నాయకత్వం తీవ్ర దిక్కుతోచని స్థితిలో పడింది. పోటీకి కావాల్సిన భారీ వ్యయాన్ని భరించి, రాజకీయంగా రిస్క్ తీసుకోవడానికి చాలామంది స్థానిక నేతలు వెనకాడుతున్నారు.పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, పాత ఎమ్మెల్యేలకు కూడా గ్రామాలు, వార్డుల వారీగా అభ్యర్థులను వెతికి పట్టుకోవడం గగనతలమవుతోంది. బలమైన ఆర్థిక స్థోమత ఉన్న నేతలు ఇప్పటికే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పార్టీల కండువాలు కప్పుకోవడానికి ప్రాధాన్యత ఇస్తుండగా, మిగిలిన మధ్యస్థ నాయకులు పోటీకి దూరంగా ఉంటూ తటస్థంగా ఉండిపోవాలని భావిస్తున్నారు. పోటీ నుంచి తప్పుకుంటే భవిష్యత్తులో పార్టీలో స్థానం ఉండదు, మిమ్మల్ని శత్రువులుగా చూస్తాం అనే రీతిలో బెదిరింపుల రూపంలో ఒత్తిడి తెస్తుండటంతో వైఎస్ఆర్‌సీపీ క్యాడర్ నలిగిపోతోంది.ఈ భయానికి, ఆందోళనకు 2019-2024 మధ్య వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన స్థానిక ఎన్నికల తీరే ప్రధాన కారణమని స్థానిక నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో ఏకగ్రీవాల పేరిట, అధికార బలాన్ని ప్రయోగించి ప్రత్యర్థులను పోటీ చేయకుండా నిరోధించారనే విమర్శలు బలంగా ఉన్నాయి. ఇప్పుడు ప్రభుత్వం మారడం, కూటమి అధికారంలోకి రావడంతో తాము పోటీకి దిగితే పాత బకాయిలు, రాజకీయ కక్షసాధింపులు, కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందనే భయంతో ద్వితీయ శ్రేణి నేతలు వెనకడుగు వేస్తున్నారు. మరొక ప్రధానమైన అంశం.. నామినేషన్ల ఖర్చులు, ఎన్నికల నిర్వహణ వ్యయాన్ని పార్టీ పరంగా భరిస్తారా లేదా అనే దానిపై అధిష్ఠానం స్పష్టత ఇవ్వకపోవడం. కేవలం టికెట్ ఇస్తాం, పోటీ చేయండి అని ఒత్తిడి చేయడం తప్ప, ఓడిపోతే రక్షణగా ఉండే రాజకీయ అభయం గానీ, ఆర్థిక చేయూత గానీ దక్కదనే నమ్మకలేమి క్షేత్రస్థాయిలో బలంగా పాతుకుపోయింది. దీంతో ప్రతిష్టాత్మక స్థానిక ఎన్నికల్లో ఖాళీగా మిగిలిపోతే పార్టీ ఉనికికే ప్రమాదమని భావించిన అధిష్ఠానం, ఒత్తిడి తంత్రాలను ప్రయోగిస్తోందిఅధికారంలో ఉన్నప్పుడు చూపిన దూకుడు, ఓడిపోయాక క్యాడర్‌కు అందించాల్సిన భరోసాగా మారలేకపోవడమే వైఎస్ఆర్‌సీపీ ప్రస్తుత పరిస్థితికి ప్రధాన కారణం. హెచ్చరికలు, ఒత్తిళ్లతో నామినేషన్లు వేయించగలరేమో గానీ, గ్రామాల్లో కార్యకర్తల్లో కసిని, ఆత్మవిశ్వాసాన్ని నింపలేరనేది స్పష్టమవుతోంది. ఈ ఫోర్స్డ్ పోటీ వ్యూహం స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీకి ఎంతవరకు మేలు చేస్తుందో లేక క్యాడర్‌ను పార్టీకి మరింత దూరం చేస్తుందో వేచి చూడాలి.

## తల్లి-చెల్లితో సెటిల్మెంట్ దిశగా పావులు

**కడప, సెప్టెంబర్ 18, పెన్ పవర్:** కుటుంబం విషయంలో జగన్ తప్పుల్ని దిద్దుకునే ప్రయత్నం చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. వైఎస్సార్ కుటుంబ అంతర్గత కలహాలు ఇప్పటికే రాజకీయంగా, సామాజికంగా ఊహించని నష్టాన్ని మిగిల్చాయి. ఎన్నికల వేళ చెల్లి షర్మిల, తల్లి విజయమ్మ రోడ్డెక్కి బహిరంగ లేఖలు రాయడం, పంపకాలపై కోర్టు మెట్లెక్కడం వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ విశ్వసనీయతను దారుణంగా దెబ్బతీశాయి. ఇంట్లోనే న్యాయం చేయలేని నాయకుడు రాష్ట్రానికి ఏం చేస్తాడన్న విపక్షాల ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లిందన్నది కాదనలేని సత్యం. ఈ క్రమంలో ఈ నష్టాన్ని ఇలాగే కొనసాగనిస్తే భవిష్యత్తు మరింత అగమ్యగోచరంగా మారుతుందని గ్రహించిన జగన్.. కుటుంబంతో వివాదాలకు తెరదించి, తల్లి-చెల్లితో సెటిల్మెంట్ దిశగా పావులు కదుపుతున్నారనే ప్రచారం జరుగుతోంది.ఈ పరిణామాల వెనుక ఉన్న ముఖ్య కారణం.. చుట్టూ ఉన్న సొంత కోటరీ పై జగన్‌కు నమ్మకం సన్నగిల్లడమేనని తెలుస్తోంది. వైఎస్ వివేకా హత్య కేసు నుంచి మొదలుకొని, షర్మిలకు వాటాల నిరాకరణ, ఎన్‌సీఎల్‌టీ వరకు వివాదాన్ని తీసుకెళ్లడంలో జగన్ పక్కనున్న కొందరు కీలక నేతలు, సలహాదారులే తప్పుడు మార్గదర్శనం చేశారన్న భావన ఇప్పుడు ఆయనలో బలపడినట్లు చెబుతున్నారు. కుటుంబంలో సయోధ్య కుదిర్చే బదులు చిచ్చు రాజేసి, తమ సొంత ప్రయోజనాలను కాపాడుకున్నారని ఆయన గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. తల్లి, చెల్లిని దూరం చేసుకుని పార్టీ పరంగానే కాకుండా నైతికంగా తీవ్ర ఏకాకిగా మారిన పరిస్థితుల్లో.. తన కోటరీ మాటలను పక్కనపెట్టి నేరుగా రాజీకి సిద్ధపడటమే మేలనే ఆలోచనకు జగన్ వచ్చినట్లు భావిస్తున్నారు.జగన్ ఆలోచనా విధానంలో వస్తున్న ఈ మార్పుకు జాతీయ రాజకీయ సమీకరణాలు కూడా ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. కేంద్రంలో బీజేపీతో ఉన్న సమీకరణాలు, రాష్ట్రంలో కూటమి పటిష్టత దృష్ట్యా.. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పుంజుకుంటుందనే గట్టి నమ్మకం వైఎస్సార్‌సీపీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. బీజేపీ అండ లేకపోతే కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి రక్షణ కష్టమని ఇన్నాళ్లూ భావించినప్పటికీ.. రేపటి రోజున కేంద్రంలో కాంగ్రెస్ కీలకంగా మారితే తన రాజకీయ భవిష్యత్తు కోసం ఆ పార్టీతో సఖ్యత తప్పనిసరి అని జగన్ అంచనా వేస్తున్నట్లు వినికిడి. అయితే, కాంగ్రెస్‌తో తెరవెనుక చర్చలు జరగాలన్నా, పార్టీ పెద్దల మద్దతు లభించాలన్నా.. ముందుగా రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌గా ఉన్న చెల్లెలు వైఎస్ షర్మిలతో ఉన్న వైరాన్ని పూర్తిగా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ ఇరువర్గాల మధ్య రాయబారానికి చొరవ చూపుతున్నారన్న గుసగుసలు బలపడుతున్నాయి.ఒకవేళ ఈ సెటిల్మెంట్ నిజంగానే పట్టాలెక్కితే.. గతంలో కుదిరిన ఎంవోయూ ప్రకారం సరస్వతి పవర్, భారతి సిమెంట్స్, సాక్షి , బెంగుళూరు ఎలహంక ప్యాలెస్ వంటి ఆస్తుల వాటాలను షర్మిల, విజయమ్మ పేర్లపైకి బదలాయించేందుకు జగన్ సిద్ధపడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాజకీయాల్లో అక్రమ సంపాదనగా ప్రత్యర్థులు ముద్రవేసిన ఆస్తుల్లో సైతం తన హక్కు కోసం పోరాడుతున్న షర్మిలకు ఆమె వాటా దక్కితే వివాదం సమసిపోవచ్చు. అయితే, జగన్ ఉచితంగా ఈ పంపకాలకు ఒప్పుకుంటారా అంటే కాదనే చెప్పాలి. ఆస్తుల సర్దుబాటుతో పాటుగా.. భవిష్యత్తులో జగన్‌ను రాజకీయంగా టార్గెట్ చేయకుండా ఉండాలని, రాజకీయంగా సహకరించాలని షరతు పెట్టే అవకాశం ఉంది. అయితే, గత ఐదేళ్లలో వ్యక్తిగతంగా, రాజకీయంగా తీవ్ర అవమానాలను ఎదుర్కొన్న షర్మిల.. కేవలం ఆస్తుల సర్దుబాటుతో జగన్ పెట్టే రాజకీయ షరతులకు ఏమేరకు తలొగ్గుతారు, కాంగ్రెస్ అధిష్ఠానం జగన్‌ను ఎంతవరకు విశ్వసిస్తుందనేది మాత్రం ఎవరూ చెప్పలేరు.

## 25 నుంచి కొత్త జిల్లా జెడ్పీ కార్యక్రమాలు

**నెల్లూరు సెప్టెంబర్ 18, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ పరిపాలన వికేంద్రీకరణ దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన 15 జిల్లాల్లో ఈ నెల 25వ తేదీ నుంచి జిల్లా పరిషత్ (జడ్పీ) కార్యాలయాల తాత్కాలిక భవనాల్లో కార్యకలాపాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ప్రస్తుత జడ్పీ పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం ఈ నెల 24వ తేదీతో ముగియనుండడంతో, మరుసటి రోజే కొత్త జిల్లాల పరిధిలో నూతన జడ్పీ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చేందుకు పంచాయతీరాజ్ శాఖ వేగంగా ఏర్పాట్లు చేస్తోంది.కొత్త జిల్లాల జడ్పీల నిర్వహణ కోసం ప్రభుత్వం ఇటీవలనే పరిపాలనాపరమైన ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా 15 జడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజుూ), అలాగే మరో 15 డిప్యూటీ సీఈవో పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన పంచాయతీరాజ్ శాఖ అధికారులకు త్వరలోనే పదోన్నతులు కల్పించనున్నారు. జడ్పీల విభజన ప్రక్రియ సజావుగా సాగేలా చూడడానికి వీలుగా పాత ఉమ్మడి జిల్లాల కార్యాలయాల నుంచి సిబ్బందిని హేతుబద్ధీకరించి కొత్త జిల్లాలకు కేటాయిస్తున్నారు.ప్రస్తుతానికి శాశ్వత భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు, అన్ని జిల్లాల్లోనూ అనువైన ప్రభుత్వ లేదా ప్రైవేట్ తాత్కాలిక భవనాల్లోనే ఈ కార్యాలయాలను ప్రారంభించనున్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన నిధుల మంజూరు, ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ, స్థానిక సంస్థల అభివృద్ధి పనుల ప్రక్రియ కొత్త జిల్లాల పరిధిలోనే చాలా వేగంగా జరగడానికి వీలవుతుంది. ఈ నూతన జడ్పీల ఏర్పాటుతో జిల్లాల వారీగా స్థానిక పాలనకు పూర్తి స్థాయి అధికారాలు బదిలీ కానున్నాయి.

పెన్ పవర్
శనివారం 19 సెప్టెంబర్ 2026

# దేశవాళీ అంపైర్లకు బీసీసీఐ గుడ్ న్యూస్.. వేతనాల పెంపునకు ఏకగ్రీవ ఆమోదం

- దేశవాళీ అంపైర్లు, రిఫరీల వేతనాల సవరణకు బీసీసీఐ ఆమోదం
- ఐపీఎల్ పాలకమండలి సభ్యులుగా అరుణ్ సింగ్ ధూమల్, మజుందార్ ఏకగ్రీవ ఎన్నిక
- 2027లో ఐపీఎల్ 20వ ఎడిషన్, 2028లో బోర్డు శతాబ్ది ఉత్సవాలకు నిర్ణయం
- దివ్యాంగ క్రికెటర్లకు మద్దతు పెంచడంపై సమావేశంలో ప్రత్యేక చర్చ
- 2026-27 వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన సర్వసభ్య సమావేశం




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) దేశవాళీ అంపైర్లు, మ్యాచ్ రిఫరీలకు సంబంధించి ఒక కీలకమైన, సానుకూల నిర్ణయం తీసుకుంది. వారి వేతనాల పెంపుతో పాటు, గ్రేడ్లను పునర్వర్గీకరించే ప్రతిపాదనకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. నేడు ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో జరిగిన 95వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దేశవాళీ క్రికెట్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ చర్య ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఈ సమావేశంలో ఐపీఎల్ పాలక మండలికి (జీసీ) ఇద్దరు సభ్యుల ఎన్నిక ప్రక్రియ కూడా పూర్తయింది. ఐపీఎల్ ఛైర్మన్‌గా మరోసారి కొనసాగేందుకు పోటీ పడిన అరుణ్ సింగ్ ధూమల్, ఇండియన్ క్రికెటర్స్ అసోసియేషన్ (ఐసీఏ) ప్రతినిధిగా ఎం. ఖైరుల్ జమాల్ మజుందార్ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ రెండు స్థానాలకు మరెవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో, బీసీసీఐ ఎన్నికల అధికారి ఏ.కే. జోటి వారి ఎన్నికను అధికారికంగా ధ్రువీకరించారు. దీనితో ఐపీఎల్ పరిపాలనలో స్థిరత్వం కొనసాగనుంది. సమావేశంలో పలు ఆర్థిక, పరిపాలనాపరమైన తీర్మానాలకు కూడా ఆమోదం లభించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిటెడ్ ఖాతాలను, 2026-27 వార్షిక బడ్జెట్‌ను జనరల్ బాడీ ఆమోదించింది. రాబోయే ఆర్థిక సంవత్సరానికి ఆడిటర్లను కూడా నియమించింది. భవిష్యత్ ప్రణాళికలపై కూడా బోర్డు దృష్టి సారించింది. 2027లో జరగనున్న ఐపీఎల్ 20వ ఎడిషన్‌ను ఘనంగా నిర్వహించాలని, అలాగే 2028లో బీసీసీఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరపాలని తీర్మానించింది. శతాబ్ది వేడుకలు 2027 డిసెంబర్‌లో ప్రారంభమై 2028 అంతటా కొనసాగుతాయని బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది.

వీటితో పాటు, లైంగిక వేధింపుల నిరోధక (గూూాం) పాలసీ కింద కొత్త అంతర్గత కమిటీని ఏర్పాటు చేశారు. వయో నిర్ధారణ విధానానికి కూడా నూతనంగా ఆమోదం తెలిపారు. దేశంలోని దివ్యాంగ క్రికెటర్లకు మద్దతును మరింత క్రమబద్ధీకరించడం, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై కూడా రాష్ట్ర సంఘాలతో

చర్చించారు. ఈ సమావేశంలో బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, కార్యదర్శి దేవజిత్ సైకియా, సౌరభ్ తివారీ, జయదేవ్ షా, రోహన్ జైట్లీ, అభిషేక్ దాల్మియా వంటి కీలక వ్యక్తులు పాల్గొన్నారు. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్ కూడా హాజరయ్యారు.ఝ

# సెమీస్‌కు చేరిన ఇండియా.. ఆసిన్ గేమ్స్ 2026లో జపాన్ చిత్తు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియన్ గేమ్స్ 2026క్వార్టర్ ఫైనల్ లో ఇండియా సూపర్ డూపర్ పర్ఫామెన్స్ తో జపాన్ ను మట్టికరిపించింది. వాళ్ల దేశంలో వాళ్లనే చిత్తు చేయడం డిఫెండింగ్ చాంపియన్ ఇండియాకు థ్రిల్లింగ్ విక్టరీ. 2026 సెప్టెంబర్ 18న జరిగిన టీ20 మ్యాచ్ లో 19.5 ఓవర్లలో కేవలం 57 పరుగులు మాత్రమే చేసి ఢీలా పడిపోయింది జపాన్.

భారత మహిళల బౌలింగ్ కు జపాన్ పరుగులు తీయడానికి చాలా తీవ్రంగా శ్రమించినా లాభం లేకుండా పోయింది. చరణీ నాలుగు వికెట్లు తీసి జపాన్ బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టింది. మరోవైపు షఫాలీ వర్మ రెండు వికెట్లు, దీప్తి శర్మ, శ్రేయాంక పాటిల్ చెరో వికెట్ తీయటంతో జపాన్ బ్యాటర్లు పరుగులు తీయలేకపోయారు. 57 రన్స్ చేసి 19.5 ఓవర్లలో ఆలౌట్ అయ్యారు. జపాన్ విధించిన స్వల్ప టార్గెట్ ను కేవలం 5 ఓవర్లలోనే ఊదేశారు హార్మన్ సేన. షఫాల్ వర్మ 15 బంతులలో 40 రన్స్ మెరుపు ఇన్నింగ్స్ తో సునాయాసంగా మ్యాచ్ గెలిచారు. 5వ ఓవర్లో షఫాలీ వరుసగా 4,4 సాధించగా, ఆ తర్వాత రిచా ఘోష్ ఫోర్ కొట్టి స్ట్రైక్ రొటేట్ చేసింది. దీంతో స్ట్రైక్ లోకి వచ్చిన షఫాలీ వర్మ.. సిక్స్ తో ఇన్సింగ్స్ పూర్తి చేసింది. దీంతో ఇండియా 8 వికెట్ల తేడాతో మ్యాచ్ గెలిచి ఆసియన్ గేమ్స్ 2026 సెమీస్ కు ఎంటరైంది ఇండియా.

# అతడు ఉండగా చింత ఎందుకు?.. శిఖర్ ధావన్‌తో బంధంపై రోహిత్ శర్మ




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, తన ఓపెనింగ్ భాగస్వామి శిఖర్ ధావన్‌తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు. 'ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ' అనే కార్యక్రమంలో పాల్గొన్న హిట్ మ్యాన్, ధావన్‌ను తన ప్రాణ స్నేహితుడిగా అభివర్ణించాడు. "నా ప్రాణస్నేహితుడు వస్తున్నాడు కాబట్టే ఈరోజు నేను ఇంత ఉత్సాహంగా కనిపిస్తున్నాను" అని రోహిత్ చమత్కరించాడు. ఈ సందర్భంగా నిజమైన స్నేహానికి రోహిత్ శర్మ ఒక చక్కని నిర్వచనం ఇచ్చాడు. "కేవలం మీమ్స్, రీల్స్ పంచుకోవడమే స్నేహం కాదు. డ్రెస్సింగ్ రూమ్ అనుభవాలను, గెలుపోటములను, క్లిష్ట పరిస్థితులను, మైదానంలో ఓపెనింగ్ బాధ్యతలను పంచుకోవడమే నిజమైన స్నేహం" అని ఆయన అన్నాడు. జూనియర్ స్థాయి నుంచే తామిద్దరం కలిసి పోటీ క్రికెట్ ఆడటంతో తమ మధ్య ఇంతటి బలమైన బంధం ఏర్పడిందని వివరించాడు.

ధావన్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించే సమయంలో తనపై ఎలాంటి ఒత్తిడి ఉండేది కాదని రోహిత్ తెలిపాడు. "శిఖర్‌తో ఆడుతున్నప్పుడు నాపై ఒత్తిడి తగ్గుతుందని ఎప్పుడూ భావించేవాడిని. ఎందుకంటే అతను ఆ ఒత్తిడిని తనపైకి తీసుకుని, నా వరకు రాకుండా చూసేవాడు. అందుకే నేను ఎప్పుడూ 'శిఖర్ ఉండగా చింత ఎందుకు' అని అనుకుంటాను" అని రోహిత్ పేర్కొన్నాడు. భారత క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఓపెనింగ్ జోడీలలో ఒకటిగా నిలిచిన వీరిద్దరి స్నేహం, క్రికెట్ ప్రయాణాన్ని ఈ ఎపిసోడ్ ఆవిష్కరించింది.



సాంప్రదాయక అందంతో ఆకట్టుకుంటున్న సీరత్ కపూర్

# ట్రెండ్ షిఫ్ట్: క్రూరత్వం నుంచి డివోషన్ వైపు!



గ్లామర్ రంగంలో ట్రెండ్ ఎంత వేగంగా మారుతుందో చెప్పడానికి నేటి సినిమా పరిశ్రమ సరళి చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. ఒకవైపు కిల్, యానిమల్ వంటి చిత్రాలు తెరపై హింసను, మునుపెన్నడూ లేని క్రూయాల్టీని ప్రదర్శించి బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించగా.. అడల్ట్ కంటెంట్ చిత్రాల జోరు కూడా బాలీవుడ్‌లో విపరీతంగా పెరిగింది. ఒకప్పుడు ఏదైనా బోల్డ్ పాయింట్ కోసం చాలా అరుదుగా వాడే -ఏ- సర్టిఫికేట్ ట్రెండ్..ఇప్పుడు దర్శకనిర్మాతలకు ఒక గుడ్డి అనుకరణగా మారుతోంది. గతంలో -యానిమల్- సాధించిన భారీ విజయంతో మొదలైన ఈ ధోరణి ఇటీవల మీర్జాపూర్, ధురంధర్ ది రివెంజ్, కాక్‌టెయిల్ 2, అస్సీ వంటి పెద్ద సినిమాలకు పాకి నిర్మాతలు ఈ బాటలోనే నడిచేలా చేసిందని విశ్లేషణలు వచ్చాయి. ఈ ట్రెండ్‌లో భాగంగానే సెప్టెంబర్ 18న విడుదలైన -దైరా-, -వైబ్- సినిమాలు కూడా సెన్సార్ బోర్డు నుంచి -ఏ- సర్టిఫికేట్ సొంతం చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాయి. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కించిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ -దైరా- చిత్రం సెప్టెంబర్ 11నే సెన్సార్ పూర్తి చేసుకుని 2 గంటల 23 నిమిషాల నిడివితో ఏ సర్టిఫికేట్ దక్కించుకుంది. ఇందులో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూనీ కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా నటిస్తున్నారు. ఒక అమ్మాయి కిడ్నాప్, అఘాయత్యం, హత్య నేపథ్యంలో సాగే ఈ కథలో జువెనైల్ చట్టాలు, ఎన్‌కౌంటర్ల చుట్టూ ఉన్న సున్నితమైన వివాదాలను చర్చించనున్నారు. ఇది నటి కరీనా కెరీర్‌లో ఏడో -ఏ- రేటెడ్ సినిమా కావడం మరో విశేషం.

అలాగే కునాల్ ఖేము దర్శకత్వంలో తెరకెక్కిన -వైబ్- చిత్రం కూడా 2 గంటల 25 నిమిషాల రన్‌టైమ్‌తో సెన్సార్‌ను పూర్తి చేసుకుని -ఏ- సర్టిఫికేట్ పొందడం గమనార్హం. ఇందులో ప్రీతి జింటా కీలక పాత్రలో నటిస్తుండగా.. మొదట ఇదొక ఫన్ ఎంటర్‌టైనర్‌గా ప్రచారం జరగడంతో చివరికి దీనికి అడల్ట్ సర్టిఫికేట్ రావడం ప్రేక్షకులకు షాకిచ్చింది. ఇలా రొమాంటిక్, క్రైమ్, వయొలెంట్ జోనర్లలో అడల్ట్ సినిమాలే సర్వవ్యాప్తంగా మారుతున్నాయని భావిస్తున్న తరుణంలో ఇండస్ట్రీలో మరో భారీ ఊహించని మార్పు చోటు చేసుకుంటోంది. కేవలం బోల్డ్ - వైలెంట్ సినిమాలకే కాకుండా డివోషనల్ చిత్రాలకు కూడా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారనే వాస్తవం క్రమంగా నిరూపణ అవుతోంది. ప్రస్తుతం గ్లామర్ - కమర్షియల్ రంగంలో డివోషనల్ సినిమాల హవా క్రమంగా పెరుగుతోంది. -హనుమాన్-, -మహావతార్ నరసింహా-, -హనుమాన్ అంశ్- వంటి చిత్రాల ఘన విజయం అందించిన స్ఫూర్తితో ఇప్పుడు వారణాసి, రామాయణం వంటి భారీ ప్రాజెక్ట్‌లతో పాటు పలువురు ఆధ్యాత్మిక గురువుల బయోపిక్‌లు, పౌరాణిక నేపథ్య చిత్రాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్నాయి. ఇవన్నీ కేవలం భక్తి భావానికి మాత్రమే పరిమితం కాకుండా.. ఆధునిక సాంకేతిక హంగులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ .. కమర్షియల్ హంగులను అద్దుకుని వస్తుండటంతో ప్రేక్షకులలో వీటిపై అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఈ పరిణామాలు గ్లామర్ రంగంలో ప్రేక్షకుల అభిరుచులు ఏ స్థాయిలో మారుతున్నాయో స్పష్టం చేస్తున్నాయి. ఒకవైపు హింసాత్మక కథలు, అడల్ట్ కంటెంట్ సినిమాలతో బాక్సాఫీస్‌ను షాక్ ఇస్తున్న మేకర్స్.. మరోవైపు దేశవ్యాప్తంగా ఉన్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక సెంటిమెంట్లను క్యాష్ చేసుకునేందుకు భారీ డివోషనల్ సినిమాల వైపు పరుగులు పెడుతున్నారు. మొత్తానికి కంటెంట్ ఏదైనా సరే ప్రేక్షకుల నాడిని పట్టుకుని.. కమర్షియల్ హంగులతో తెరకెక్కిస్తే అది ఏ జోనర్ అయినా సరే అఖండ విజయాలను సాధించగలదని నేటి ట్రెండ్ నిరూపిస్తోంది.



రాశి ఖన్నా అప్రయత్నమైన ఆకర్షణను నిర్వచించింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com